ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

మంగళవారం, ఆగస్ట్ 19, 2014,

ఇరవై ఒకటవ సమావేశము, సంపుటము–I, నంబరు–2 ,

జయనామ సంవత్సరం, శ్రావణం 28.

**TUESDAY, THE 19th DAY OF AUGUST, 2014,**

**TWENTY FIRST SESSION, VOLUME - I, NO.2,**

**28TH SRAVAN, 1936 S.E.**

*****

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు**

**మంగళవారం, ఆగస్ట్ 19, 2014.**

# అధికార నివేదిక

---

<u>విషయ సూచిక</u>

---

(1) సభా కార్యక్రమం – వాయిదా తీర్మానం

(2) నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

(3) సభా సమక్షంలో పెట్టిన పత్రం (బి.ఎ.సి. నివేదిక)

---

**ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL**
**TUESDAY, THE 19TH DAY OF AUGUST, 2014**
(THE HOUSE ASSEMBLED AT 10.00 A.M.)
(THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)

* * *

## సభా కార్యక్రమం – వాయిదా తీర్మానం

MR. CHAIRMAN: Today, I have received One Adjournment Motion Notice.

Adjournment Motion notice given by Sri C. Ramachandraiah Garu regarding the discussion on the selection of New Capital for the State of Andhra Pradesh, has been disallowed.

శ్రీ సి.రామచంద్రయ్య (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, రాజధాని ఎంపిక కోసం శివరామకృష్ణన్ కమిటీని నియమిస్తూ, ఆరు నెలలలోగా ఆ కమిటీ ప్రభుత్వానికి రిపోర్టును సమర్పిస్తుందని ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో ఎక్స్‌క్లూజివ్‌గా మెన్షన్ చేయడం జరిగింది. The Minister says, it is advisory and I will accept. But, at least you should be in a position to accept the advice or reject the advice of the Committee, which has been constituted exclusively for that purpose. అది రాకముందే, ఒక ప్రాంతంలో రాష్ట్ర రాజధానిని పెట్టబోతున్నామని ప్రభుత్వం వైపు నుంచి కొంతమంది అధికారికంగా చెబుతున్నారు, మరికొంతమంది దానికి సంబంధించిన సమాచారాన్ని లీక్ చేస్తున్నారు. It may be prerogative of the State Government to select the Capital. నేను ఆ విషయాల్లోకి వెళ్లదలచుకోలేదు. కానీ, ఇది ఒక పార్టీకి సంబంధించిన అంశం కాదు, కేవలం ఒక ప్రాంతానికి చెందిన ప్రజలకు సంబంధించిన అంశం కాదు, మొత్తం రాష్ట్ర జనాభాకు సంబంధించిన అంశం. మూడవది, ప్రభుత్వ చర్యలవల్ల ఏదైనా మరొక ఉద్యమం వస్తే తప్ప ఒకసారి రాజధానిని నిర్ణయించిన తర్వాత కొన్ని తరాలుగా అది రాజధానిగానే చలామణీ అవుతుంది. అనేక నూతన సంస్థలను కొత్త రాష్ట్రంలో నెలకొల్పవలసి ఉంది. ప్రతి ఒక మంత్రి వారి జిల్లాలో ఆ నూతన సంస్థలను నెలకొల్పబోతున్నట్లు అనౌన్స్ చేస్తున్నారు. ఏ సంస్థలు ఎక్కడ పెట్టబోతున్నారు, ఎవరు నిర్ణయిస్తారు అనే విషయాల్లో సభలో మా అభిప్రాయాలు కూడా తీసుకోవాలి కదా! We are representing the entire people of Andhra Pradesh. మా అభిప్రాయాలు కూడా తీసుకోండి. వారి వారి ప్రాంతాల గురించే మాట్లాడతామనే chauvinistic attitude సభ్యులకు ఉండడాన్ని నేను deny చేస్తున్నాను. విజ్‌డమ్ కలిగి ఉండి హోలిస్టిక్‌గా మాట్లాడే అనేక మంది సభ్యులు ఈ సభలో ఉన్నారు.

MR. CHAIRMAN: We can give views to the Committee and they would enquire into the matter.

శ్రీ సి.రామచంద్రయ్య: అధ్యక్షా, బి.ఏ.సి. మీటింగులో ఈ అంశం గురించి అడిగినప్పుడు ఏకాభిప్రాయం రాదని రెండు కారణాలు చెప్పారు. ఏకాభిప్రాయం తప్పకుండా రావాలంటే ఏ అంశం కూడా ఎక్కడా చర్చకు రాదు. రాజకీయాలు ఆ విధంగా divisive politicsగా మారిపోయాయి. కాబట్టి ఏ అంశం మీదా prudent గా చర్చించి ఏకాభిప్రాయం వస్తుందనేది లేదు. అది prerequisite కూడా. రెండవది, దీనిని సెన్సిటివ్ అంశం అని అంటున్నారు, సెన్సిటివ్ అంశం అయిన రాష్ట్ర విభజనే జరిగిపోయింది. దానిని మించిన సెన్సిటివ్ అంశం ఉండదు. తెలంగాణవారు దానిపై మాట్లాడితే అది చట్టంలోనే ఉంది, ఆరోజు మీరు ఒప్పుకున్నారు,

ఈరోజు మీరు ఎందుకు అడ్డం చెబుతున్నారని వారిని ప్రభుత్వం తప్పుపడుతోంది. ఈ చట్టంలో కూడా కమిటీ నివేదిక ఇచ్చిన తర్వాత నిర్ణయం తీసుకోమని ఉంది. మీరు దానిని ఎందుకు కాదని చెబుతున్నారు? మీకొక న్యాయం, వారికొక న్యాయమా? లేకపోతే మీకొక లాజిక్, వారికొక లాజిక్కా? అందువల్ల ఈ అంశంపై చర్చను చేపట్టి మా అభిప్రాయాలు కూడా తీసుకోండి. After that, the Government can come to a conclusion. మాకెటువంటి అభ్యంతరం లేదు. అందువల్ల మేము దానిపై వాయిదా తీర్మానం ఇచ్చాము.

మిస్టర్ ఛైర్మన్ : నేను ఇంతకుముందే డిస్ఎలౌ చేశాను. కమిటీ నివేదిక వచ్చిన తర్వాత ఆ అంశం గురించి చర్చిస్తే బాగుంటుంది.

శ్రీ సి.రామచంద్రయ్య : సరే సర్. కమిటీ నివేదిక వచ్చిన తర్వాత, సభ్యులంతా దానిని స్టడీ చేసిన తర్వాత మాకు దానిపై చర్చించేందుకు అవకాశం ఇవ్వండి. కనీసం దానిపై మాకు ఒక రూలింగ్ ఇవ్వండి.

MR. CHAIRMAN: After submission of the report, it is better to discuss on that subject. Let us not influence anybody.

SRI C.RAMACHANDRAIAH: Sir, the Government itself is trying to influence the Committee. That is our main complaint. For the first time, the State Government is questioning the authority of Government of India to constitute a Committee. కమిటీని ప్రభావపరిచే పరిస్థితి తేవద్దనేదే మా విన్నపం. ఆ కమిటీ మాకు ఇబ్బందులు కలిగిస్తోందనే అభిప్రాయం ప్రభుత్వానికుంది. మాకిది ఆశ్చర్యంగా ఉంది.

శ్రీ పి.నారాయణ: అధ్యక్షా, ఈ నెలాఖరులోగా నివేదికను సమర్పిస్తామని ఆ సలహా సంఘం చెప్పడం జరిగింది. ఆ నివేదిక కోసం మేము వేచిచూస్తున్నాము. 13 జిల్లాలకు రాజధాని సమదూరంలో ఉండాలి, అన్ని జిల్లాలకు సమన్యాయం చేయాలనేది రాష్ట్రప్రభుత్వ కాన్సెప్ట్. ఒకవైపు రాయలసీమకు అనంతపురం చివరి జిల్లా, మరొకవైపు కోస్తాంధ్రకు శ్రీకాకుళం చివరిజిల్లా. అన్ని ప్రాంతాలకు రాజధాని నగరం సమదూరంలో ఉంటే బాగుంటుందని మేము ఆలోచిస్తున్నాము. కమిటీ నివేదిక వచ్చిన తర్వాత దానిపై చర్చను చేపడదాము.

శ్రీ సి.రామచంద్రయ్య: అధ్యక్షా, చరిత్రకు భిన్నంగా చెప్పే కాన్సెప్ట్ ఇది. యూరోపియన్ దేశాల్లో ఉండే రాజధాని నగరాలన్నీ extreme గానే ఉన్నాయి. ఉదాహరణకు, లండన్, పారిస్, బ్రెజిల్ లేదా ఏదైనా నగరాన్ని తీసుకోండి. మనదేశంలో ఉన్న తమిళనాడులో రాజధాని ఎక్కడ ఉంది, కర్నాటకలో రాజధాని ఎక్కడ ఉంది, మన nation క్యాపిటల్ ఎక్కడ ఉంది? మీరు మీ convenient justification ఇస్తే మేము ఒప్పుకోవడానికి సిద్ధంగా లేము. But, we are not opposing your selection. మీరు రాజధాని నగరాన్ని ఎంపిక చేసుకోండి. కానీ, మీరు ఎంపిక చేసేముందు, let our opinions go on record.

శ్రీ పి.నారాయణ: అవన్నీ ఏర్పడినపుడు ఎక్కడైతే పోర్టులున్నాయో సహజంగానే ఏర్పడ్డాయి. ఉదాహరణకు సింగపూర్‌ను తీసుకుంటే, 50 సంవత్సరాల క్రితం మత్స్యకారులు గల చాలా చిన్న గ్రామం. అది నేచురల్‌గా అభివృద్ధి చెందింది. కానీ, మనం నేడు కొత్తగా రాజధాని నగరాన్ని తయారు చేసుకోబోతున్నాము.

SRI C.RAMACHANDRAIAH: Sir, Singapore is a Capital Country.

MR. CHAIRMAN: Let us not go into the merits of eligibility and ineligibility. The Government had agreed for discussion on the subject. Let the report come before the House, then we will discuss on this issue. Okay, let us not go into the details.

SRI C.RAMACHANDRAIAH: Okay Sir.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానాలు

### ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం

ప్రశ్న నెం. 7348 (11)
శ్రీ బి.చెంగల్ రాయుడు, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమం & సాధికారత, గిరిజన సంక్షేమం, సాధికారత శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఎస్.సి./ ఎస్.టి./ బి.సి. వర్గాల విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం సహాయం అందిస్తున్నదన్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, గత ఐదు సంవత్సరాలలో అందిన ధనం పరిమాణం వివరాలను కేటగిరి వారీగా తెలపండి.
ఇ) సదరు పథకం క్రింద ఈ తేదీ నాటికి విద్యాసంస్థలకు బకాయి ఉన్న ధనం పరిమాణం ఎంత?

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమం & సాధికారత, గిరిజన సంక్షేమం, సాధికారత శాఖ మంత్రి (శ్రీ రావెల కిషోర్ బాబు):

అ) అవునండీ. ఎస్.సి., ఎస్.టి.ల విషయంలో మాత్రమే.
ఆ) ఫీజు రీయింబర్స్‌మెంట్ నిమిత్తం గత ఐదు సంవత్సరాలలో కేంద్రప్రభుత్వం నుండి అందిన నిధుల పరిమాణం వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| కేటగిరీ | 2009-10 నుండి 2013-14 వరకు |
|---|---|
| ఎస్.సి. | రూ. 1698.77 కోట్లు |
| ఎస్.టి. | రూ. 410.93 కోట్లు |
| బి.సి. | ఏమీ లేదు. |
| మొత్తం | రూ. 2109.70 కోట్లు |

ఇ)

| కేటగిరీ | బకాయి మొత్తం |
|---|---|
| ఎస్.సి. | రూ. 72.32 కోట్లు |
| ఎస్.టి. | రూ. 43.39 కోట్లు |
| బి.సి. | రూ. 267.89 కోట్లు |
| మొత్తం | రూ. 383.60 కోట్లు |

ఉ.10.10

శ్రీ బి.చంగల్ రాయుడు (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, మైనారిటీలు కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందే వెసులుబాటు ఉందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ రావెల కిషోర్ బాబు ః అధ్యక్షా, కేంద్రం అందిస్తున్న సహాయానికి సంబంధించి ఫీజు రీయింబర్స్‌మెంట్ కేవలం ఎస్సీ, ఎస్టీ విద్యాలర్థులకు మాత్రమే వర్తిస్తుంది, మైనారిటీలకు ఇవ్వడంలేదు. మైనారిటీ, బిసి, ఈబిసి, వికాలంగులైన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చేస్తుంది.

శ్రీ బి.చంగల్ రాయుడు ః కేంద్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయమని రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు మంజూరు చేస్తుంది. అలా వచ్చిన నిధులను ఒక నిర్ణీత సమయంలోపు సదరు విద్యా సంస్థలకు చెల్లించలేక పోతే వడ్డీతో పాటు చెలించే విధంగా మీకైనా ఒక సర్క్యులర్ వచ్చిందా? అటువంటిదేమైనా వచ్చి ఉంటే దాన్ని బహిర్గతం చేయాల్సిన అవసరం ఉంది. కేంద్ర ప్రభత్వం ఇస్తున్న నిధులను విద్యా సంస్థలకు సరైన సమయంలో చెల్లించలేకపోతున్నాం. ఎస్సీ, ఎస్టీ, బిసి, ఈబిసి, మైనారిటీ, వికలాంగులైన విద్యార్థులందరికీ కలిపి దాదాపు వెయ్యి కోట్ల మేరకు విద్యా సంస్థలకు బలాయిలు చెల్లించవలసి ఉంది. వారు కూడా విద్యా సంస్థలు నిర్వహించుకోవాలి కదా ! ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఇతర దేశాల్లోకి వెళ్లి చదవడానికి కూడా కేంద్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. దానిపై కూడా గౌరవ మంత్రి గారు సభకు వివరణ ఇస్తే బాగుంటుందని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు (శాసనసభ నియోజకవర్గం)ః ఫీజు రీయింబర్స్‌మెంట్ క్రింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇస్తున్న సహాయం పూర్తిగా సరిపోతుందా? ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇస్తున్న సహాయాలనికి అదనంగా ఎంత జమ చేసి చెల్లించవలసి వస్తుంది అనే వివరాలు తెలియజేయవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకరరావు (నామినేటెడ్)ః ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు సంబంధించి ఫీజు రీయింబర్స్‌మెంట్ క్రింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇస్తున్నా ఇంకా దాదాపు రూ.70.00 కోట్ల మేరకు సహాయం అవసరమవుతుంది. విద్యాసంస్థలకు బకాయిలు ఉన్నట్లయితే విద్యార్థులకు, యాజమాన్యానికి మధ్య ఇబ్బందులు తలెత్తుతాయి. కాబట్టి ఈ బకాయిలు ఎందుకు ఉన్నాయి? ఉన్న బకాయిలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి సహాయం వచ్చే విధంగా చర్యలు తీసుకొని త్వరగా బకాయిలు చెల్లించాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె.యస్. లక్ష్మణరావు (ఉపాధ్యాయ నియోజకవర్గం, కృష్ణా, గుంటూరు)ః అధ్యక్షా, ఈ విద్యా సంవత్సరంలో ఇంజనీరింగ్ విద్యార్థుల వెబ్ కౌన్సిలింగ్ ప్రారంభమైంది కానీ పాలిటెక్నిక్ మొదలైన వాటికి ఇంకా ప్రారంభం కాలేదు. కొత్త ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానానికి కట్టుబడి ఉందా? ఎందుకంటే, విద్యార్థులు చాలా అస్పష్టంగా ఉన్నారు కాబట్టి ప్రభుత్వం దాన్ని నిర్దిష్టంగా ప్రకటించాల్సిన అవసరం ఉంది. రెండవదిగా ఇంతకు ముందున్న బకాయిలు ఒక గుంటూరు జిల్లాలోనే దాదాపు రూ.150 కోట్లు చెల్లించాల్సి ఉంది. మొత్తం 13 జిల్లాల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి ఎంత బకాయిలున్నాయి, ఎప్పటిలోగా చెల్లిసారు?

శ్రీ రావెల కిషోర్ బాబు : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతాను. గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నల్లో సభ్యులు శ్రీ కె.యస్. లక్ష్మణరావు గారు అడిగిన ప్రశ్న ప్రస్తుతం చాలా ప్రధానమైనది. ఎందుకంటే కౌన్సిలింగ్ ప్రారంభమైంది. నిన్నటివరకు పొరుగు రాష్ట్రమైన తెలంగాణా రాష్ట్రం ఫీజు రీయింబర్స్‌మెంట్ మీద అనేక వివాదాలు సృష్టించింది. అవి ఇంకా సమసిపోలేదు. అంటే 1956 సంవత్సరం తరువాత తెలంగాణా రాష్ట్రానికి వచ్చిన వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వము అని "FAST" (ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఫర్ స్టూడెంట్స్ ఆఫ్ తెలంగాణా) అనే పథకాన్ని ప్రవేశపెట్టారు. అది ఆర్టికల్ 371డి ప్రకారం రాజ్యాంగ విరుద్ధం, చట్ట విరుద్ధం అనే మా ప్రభుత్వం పదే పదే విజ్ఞప్తి చేసింది. ఆ విషయమై మేము కేంద్ర ప్రభుత్వానికి కూడా విన్నవించాం. గవర్నరు గారికి కూడా విన్నవించాం. తెలంగాణా ప్రభుత్వానికి కూడా మేము అనేక సార్లు విజ్ఞప్తి చేయడం జరిగింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 371డి ప్రకారం అర్హత పరీక్షకు ముందు నాలుగు సంవత్సరాలు ఎక్కడైతే విద్యార్థులు చదువుకుంటారో ఆ విద్యార్థులను స్థానికులుగా పరిగణించబడుతుంది. కాబట్టి వారందరికీ ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాల్సిందేనని మేము తెలంగాణా ప్రభుత్వానికి పదే పదే చెప్పడం జరిగింది. అయినప్పటికీ వారు 1956 సంతవత్సరాన్ని పరిగణలోకి తీసుకొని ఫీజు చెల్లించకూడదనే విధానపరమైన నిర్ణయం తీసుకున్నట్లుగా పత్రికల్లో కూడా పదే పదే వచ్చింది. కనుక ఈ వివాదాన్ని తగ్గించేందుకు గౌరవ ముఖ్యమంత్రి గారు జనాభా ప్రాతిపదికన 58 : 42 శాతం ప్రకారం (ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలు) విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చేస్తామని ప్రకటించారు. దానికి కూడా తెలంగాణా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాలేదు.

ఉ.10.20

అయినప్పటికీ కూడా మన విద్యార్థుల భవిష్యత్తు కాపాడి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత మన మీద ఉందనే ఉద్దేశ్యంతో ఒక జీ.ఓను విడుదల చేయబోతున్నాము. ఎందుకంటే ఎంసెట్ కౌన్సిలింగ్ కూడా మొదలైంది. దానికి కావలసిన మెటీరియల్ అంతా కూడా మేము రెడీ చేశాము. గౌరవ ముఖ్యమంత్రిగారితో చర్చించి ఈ రోజు కానీ, రేపుకానీ జీ.ఓ ఇష్యూ చేస్తాము. అయితే రెండు, మూడు అంశాలమీద నిర్ణయం తీసుకోవాల్సిన అవసరముంది. 1956వ సంవత్సరం తరువాత వచ్చినటువంటి తల్లిదండ్రులు ఎవరైతే ఉన్నారో వాళ్ళ విద్యార్థులకి మనం ఫీజు రీఇంబర్స్‌మెంట్ చేయాలా, వద్దా అనే అంశంమీద నిర్ణయం తీసుకోవాలి. అదేవిధంగా ఆర్టికల్ 371(డి) అనేది రాజ్యాంగంలో పొందుపరిచిన అంశం. రాష్ట్ర పునర్విభజన చట్టం–2014కు సంబంధించి పేరా 95లో కూడా ఆర్టికల్ 371 (డి)ని ఉటంకించారు. ఒకవేళ ఆ అంశానికి కూడా తెలంగాణ ప్రభుత్వం కట్టుబడకపోతే మనం ఎంతమంది విద్యార్థులకి ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇవ్వాలనేది పరిశీలించాలి. ప్రస్తుతం కర్నాటక, తమిళనాడులో చదువుతున్నటువంటి మన రాష్ట్ర ఎస్.సి, ఎస్.టి విద్యార్థులకు మన రాష్ట్ర ప్రభుత్వం ఫీజులు చెల్లిస్తోంది. ఆ విధానాన్ని ఇక్కడేమైనా పాటించగలమా అనే అంశంతోపాటు మిగిలిన అన్ని అంశాలపై కూడా చర్చ జరిపి గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాలతో ఈరోజు ఒక నిర్ణయం తీసుకుని రేపు జీ.ఓ ఇష్యూ చేస్తాము. మన విద్యార్థులకి ఎలాంటి అసౌకర్యం కలగకుండా, వారి భవిష్యత్తుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, వారిని మన సొంత బిడ్డలుగా చూసుకుని వారందరికీ కూడా ఫీజు రీయంబర్స్‌మెంట్ ఏ విధంగా చెల్లించాలనే అంశంమీద మేము పరిశీలిస్తున్నాము. ఒకటి, రెండు రోజులలో దీనిమీద ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

విదేశాలలో విద్యనభ్యసిస్తున్న మన విద్యార్థులకు ఏమైనా స్కాలర్‌షిప్స్ ఇస్తున్నామా అని గౌరవ సభ్యులు అడిగారు. మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంబేద్కర్ పేరుమీద విదేశాలలో విద్యనభ్యసిస్తున్న ఎస్.సి, ఎస్.టి విద్యార్థులకు ప్రభుత్వం రు.10 లక్షలు గ్రాంట్‌గా ఇస్తూ, ఇంకొక రు.10 లక్షలు బ్యాంక్ లోనుకు గ్యారెంటీ ఇస్తున్నాము. గత సంవత్సరం ఈ 13 జిల్లాలకు సంబంధించి 12 మంది విద్యార్థులకు సహాయం అందచేయడం జరిగింది. అలాగే ఈ స్కీముకు బహుళ ప్రాచుర్యం ఇవ్వాలని నిర్ణయించి ప్రెస్‌మీట్ పెట్టి విస్తృతంగా ప్రచారం చేశాను. జిల్లాలలో కరపత్రాల ద్వారా ప్రచారం చేయాలనే ప్రయత్నాలు చేస్తున్నాము. ఈ స్కీము ఎంతమంది విద్యార్థులకైనా వర్తిస్తుంది కాబట్టి గౌరవ సభ్యులందరూ కూడా వారి వారి నియోజకవర్గ పరిధిలో దీనికి ప్రచారం కల్పించి ఎక్కువమంది విద్యార్థులను రెకమండ్ చేయాలని కోరుతున్నాము. గతంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌గారు కూడా విదేశీ విద్య కోసం బరోడా మహారాజు సాహెబ్ సాధూ మహారాజ్‌గారి నుండి స్కాలర్‌షిప్‌ను అందుకుని కొలంబియా యూనివర్సిటీలో చదువుకుని ఇంత పెద్ద ఉద్యమకారుడిగా, మన రాజ్యాంగాన్ని రాసినటువంటి నేతగా ఎదిగారు. అందుకే ఈ స్కాలర్‌షిప్ పథకానికి కూడా అంబేద్కర్‌గారి పేరు పెట్టడం జరిగింది.

ఎస్.సి, ఎస్.టి విద్యార్థులు విదేశాలలో చదువుకోవడం కోసం మా ప్రభుత్వం తప్పకుండా అన్ని చర్యలు తీసుకుంటుంది. గౌరవసభ్యులు అర్హులైన విద్యార్థులను ఎంతమందిని రెకమండ్ చేసినా వారందరికీ కూడా ఈ స్కాలర్‌షిప్ అందించడానికి సిద్ధంగా ఉన్నాము. ఫీజు రీయంబర్స్‌మెంట్‌కు సంబంధించి కేంద్రప్రభుత్వం అందచేసే లబ్ధిని కూడా వెంటనే రిలీజ్ చేస్తున్నాము. అది మన దగ్గర పెట్టుకుని దానికి వడ్డీ కట్టాల్సినటువంటి అవసరంలేదు. మనం పోయిన సంవత్సరం పెట్టిన ఖర్చును, ఈ సంవత్సరం పెట్టిన ఖర్చును బేరీజు వేసుకుని దానికి సంబంధించిన వ్యత్యాసాన్ని వారు ఇస్తున్నారు. సుమారు 30 నుండి 40 శాతం వరకు కేంద్ర ప్రభుత్వం నుండి ఎస్.సి, ఎస్.టిలకు అసిస్టెన్స్ ఇస్తున్నారు. మైనారిటీలకు, బి.సీలకు 10 శాతం, 20 శాతం తేడా ఉంది. అయితే బి.సిలు, మైనారిటీలకు బడ్జెట్ కూడా చాలా తక్కువగా ఉండడంవల్ల వారు దానిని అందచేయడం లేదు. ఎస్.సి, ఎస్.టి, బి.సి, వికలాంగ విద్యార్థుల చదువుకు సహాయం చేయడంకోసం మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. అన్ని రకాల సౌకర్యాలు కలుగచేసి, స్కాలర్‌షిప్స్ ఇచ్చి వాళ్ళు చదువుకునేటట్లు ప్రోత్సహించాలని గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కాబట్టి ప్రభుత్వం ఈ దిశగా అన్ని చర్యలు తీసుకుంటోంది.

శ్రీ కె.ఎస్ లక్ష్మణరావు : అధ్యక్షా నేను మాట్లాడతాను.

MR. CHAIRMAN : I am not allowing you.

Sri C.RAMACHANDRAIAH : Sir, it is a concern of thousands of students. కాబట్టి వీలైనంతవరకూ ఈ అంశానికి సంబంధించిన చర్చకు ఎక్కువ సమయమిస్తే బాగుంటుంది.

మిస్టర్ ఛైర్మన్ : ప్రశ్న వేసింది చెంగల్‌రాయుడుగారు. కానీ మీరందరూ అడుగుతున్నారు. ఇది వేలమంది విద్యార్థులకు సంబంధించిన విషయం.

Sri C. RAMACHANDRAIAH : This House consists of Members elected from the Graduates and the Teachers constituencies. ఈ ఇష్యూ వాళ్ళకి సంబంధించింది. మాకు ఇంకా కొన్ని సందేహాలున్నాయి.

మిస్టర్ ఛైర్మన్ : ఇంకా కొన్ని సందేహాలున్నాయి కరెక్టే Minister garu you (Sri R. Kishore Babu) kindly, take a note of it. You should have convened a meeting before taking a final decision.

శ్రీ సి.రామచంద్రయ్య : చర్చ కాదు సార్ ఇది. There is no time at all. రెండు రోజులలో జీ.ఓ ఇష్యూ చేస్తామంటున్నారు. ప్రభుత్వం ఏ విధంగా జీ.ఓ ఇష్యూ చేస్తుంది.

MR. CHAIRMAN : Before taking a decision, the Government should have convened a meeting on the subject. Therefore, the Government may get clear cut suggestion from the Members.

శ్రీ సి.రామచంద్రయ్య : సార్, ఇది రాజ్యాంగపరమైన సమస్య అన్నారు. It is a constitutional problem. It may be ultra-virus. You have been trying to pacify, but you have failed. తెలంగాణ ప్రభుత్వంతో డిస్ప్యూట్ ఉందన్నారు. 1956 సంవత్సరం కట్ ఆఫ్ డేట్ పెట్టడంవల్ల అంతకుముందు ఇక్కడున్న విద్యార్థులకే అర్హత వస్తుంది. 1956 సంవత్సరం తరువాత వచ్చిన వారు అర్హులుకారు. సార్, ఒక ముప్పై, నలభై కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. ఆర్థికశాఖామాత్యులు బ్రహ్మాండమైన బడ్జెట్ పెట్టబోతున్నారు. ఆ మాత్రం ఇవ్వలేరా? ఈరోజు విద్యార్థులకు మీరు ఇస్తారా? లేదా? అన్నదానిపై వారి అడ్మిషన్స్ ఆధారపడి ఉన్నాయి. ప్రభుత్వం రీయంబర్స్‌మెంట్ ఇస్తేనే ఆ విద్యార్థులు ప్రొఫెషన్ కోర్సులు చేయగలుగుతారు. లేకపోతే వారు చదువును మధ్యలోనే ఆపేస్తారు. కాబట్టి విద్యార్థుల విషయంలో మీరు లిబరల్‌గా ఉండి తరువాత కావాలంటే తెలంగాణ ప్రభుత్వంతో సెటిల్ చేసుకోండి. ఆ ప్రభుత్వం వారు ఇస్తే తీసుకోండి. మన విద్యార్థులకు మనం భరించకుండా ఎవరినో భరించమంటే మన విద్యార్థులే ఇబ్బంది పడతారు.

శ్రీ రావెల కిషోర్‌బాబు : అధ్యక్షా, గౌరవ సభ్యులు రామచంద్రయ్యగారు చెప్పిన దానికి సమాధానం చెప్తాను. మన విద్యార్థులకు ఎట్టి పరిస్థితులలోనూ అన్యాయం జరిగే ప్రశ్న లేదని మా ప్రభుత్వం తరఫున హామీ ఇస్తున్నాము. అవసరమైతే ఫీజు రీయంబర్స్‌మెంట్ చెల్లించే బాధ్యత మేము తీసుకుంటాము. కానీ ఇందులో కొన్ని వివాదాలున్నాయి కాబట్టి జీ.ఓ ఇష్యూ చేయడానికి ముందే గౌరవ సభ్యుల సలహాలు కూడా తీసుకుంటాము. అయితే మేము ఫెయిలయ్యామని గౌరవ సభ్యులు అన్న దానిని మేము అంగీకరించడంలేదు.

SRI C.RAMACHANDRAIAH : With all your sincerity you have put your efforts. But, you have failed.

శ్రీ రావెల కిషోర్‌బాబు : పొరుగు రాష్ట్రం పిపిఏలు, ఆర్టికల్ 371 (డి), జల వివాదాలు, సచివాలయంలో ఫెన్సింగ్ వేయడం, సింగరేణి నుంచి బొగ్గు సరఫరా లాంటి అనేక అంశాల మీద పొరుగు రాష్ట్రం మమ్మల్ని ఇబ్బంది పెడుతూ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుంటే ప్రతిపక్ష సభ్యులెవరూ కూడా ఇంతవరకూ నోరు మెదపలేదు. కానీ మేము చర్చల వరకూ తీసుకువచ్చి విజయవంతమయ్యాము. తప్పకుండా మన విద్యార్థులకు న్యాయం చేస్తాము.

శ్రీ సి.రామచంద్రయ్య : సార్, గతంలో ఆనం రామనారాయణరెడ్డి గారిని ఎవరైనా ప్రశ్న వేస్తే, ఆ ప్రశ్న వేసినవారే ఆయన దగ్గరికెళ్ళి సార్, చాలా సంతృప్తికరమైన సమాధానం వచ్చింది ఇంక స్టాప్ చేయండని ఆయన చేతులు పట్టుకుని అనేవారు. ఆ పరిస్థితి తీసుకువస్తున్నారు మిత్రులు.

మిస్టర్ ఛైర్మన్ : సవివరమైన సమాధానం చెప్పిన మంత్రిగారు కూడా సభ్యులతో సంప్రదింపులు చేసిన తరువాతనే జీ.ఓ ఇష్యూ చేస్తామన్నారు కదా.

ఉ. 10.30

## ఉపాధ్యాయుల సర్వీసు క్రమబద్ధీకరణ

ప్రశ్న నెం. 7358 (12)
సర్వశ్రీ బాలసుబ్రహ్మణ్యం విటపు, యండపల్లి శ్రీనివాసులు రెడ్డి, ఎం.ఎల్.సీలు.,

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం మరియు సాధికారత శాఖ మంత్రి గారు దయ చేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) సాంఘిక సంక్షేమ నైవాసిక పాఠశాలల్లో గత 20-25 సంవత్సరాల నుండి తాత్కాలిక ప్రాతిపదికపై చాలామంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారన్న విషయం వాస్తవమేనా;
ఆ) అయితే, వారి సర్వీసులను క్రమబద్ధీకరించేందుకు ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం మరియు సాధికారత శాఖ మంత్రి (శ్రీ రావెల కిషోర్ బాబు) :

అ) అవునండీ. 12 మంది తాత్కాలిక ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు.
ఆ) లేదండీ.

శ్రీ రావెల కిషోర్ బాబు : అధ్యక్షా, గౌరవ సభ్యులు తాత్కాలిక ప్రాతిపదికపై సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఎవరైనా పని చేస్తున్నారా అని ప్రశ్న వేశారు. దానికి అవును. పనిచేస్తున్నారని చెప్పాను. వారు 12 మంది ఉన్నారు. వారి సర్వీసులను క్రమబద్ధీకరించేందుకు ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయా అని అడిగారు. ప్రస్తుతానికి అటువంటి ప్రతిపాదనలు ఏమీ లేవు. గతంలో అడహాక్ బేసిస్‌లో పనిచేస్తున్న 50 మంది ఎవరైతే ఉన్నారో వారిలో 38 మందిని రెగ్యులరైజ్ చేయడం జరిగింది. ఇది గతానికి సంబంధించింది. 1984వ సంవత్సరంలో ఏపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ యాక్ట్ వచ్చింది. ఈ APSWREI సొసైటీ ఏర్పడక ముందు ఈ 50 మందిని అడహాక్ బేసిస్‌లో అప్పటి ప్రభుత్వం రిక్రూట్ చేయడం జరిగింది. తరువాత ఈ 50 మందిని రెగ్యులరైజ్ చేసే ప్రక్రియలో 1994లో 1995లో రెండు జీ.ఓలు వచ్చాయి. ఆ జీ.ఓల ప్రకారం ఈ 50 మందిలో 38 మందిని రెగ్యులరైజ్ చేయడం జరిగింది. 12 మంది మాత్రం మిగిలిపోయారు. ఈ 12 మంది మిగిలిపోవడానికి గల కారణం ఏమిటంటే.. 1993 నాటికి వారి యొక్క వయస్సు సరిపోకపోవడం, అవసరమైన క్వాలిఫికేషన్స్ లేకపోవడం వంటి రెండు, మూడు కారణాల వల్ల వారిని రెగ్యులరైజ్ చేయలేదు. వారిని రెగ్యులరైజ్

చేయలేకపోయినప్పటికీ ఆ 12 మందికి అన్యాయం జరగకుండా వారికి టైం టు టైం pay ను రివైజ్ చేస్తూ వచ్చాం. రెండు, మూడు సార్లు మిగతా ఉద్యోగులతో సమానంగా వారి వేతనాలను రివైజ్ చేస్తూ వచ్చాం. ప్రస్తుతానికి వారిని రెగ్యులరైజ్ చేసే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఏమీ లేదు.

మిస్టర్ ఛైర్మన్ ః సప్లిమెంటరీ అడగకుండానే మంత్రి గారు మొత్తం సమాచారాన్ని చెప్పారు.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (ఉపాధ్యాయ నియోజకవర్గం, శ్రీకాకుళం, విజయనగరం మరియు విశాఖపట్నం)ః అధ్యక్షా, క్వశ్చన్ సైడ్ రూట్ అయింది. కరెక్ట్ రూట్‌లో లేదు.

శ్రీ ఎమ్.వి.ఎస్. శర్మ (పట్టభద్రుల నియోజకవర్గం, శ్రీకాకుళం, విజయనగరం మరియు విశాఖపట్నం)ః The House is not in order. Please, check Sir. సభ్యులు వారి, వారి సీట్లలో ఉన్నారో, లేదో చూడాలి. ఒకసారి చూడండి. House is not in order. Please, examine and ask the Members to sit in their respective seats.

శ్రీ యనమల రామకృష్ణుడు (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, మెంబర్స్ ఓటింగ్ సమయంలో, మాట్లాడే సమయంలో తప్ప ఎవరు ఎక్కడ కూర్చున్నా జనరల్‌గా, ట్రెడిషనల్‌గా ఏమీ అభ్యంతరం లేదు. ఓటింగ్ జరిగేటప్పుడు మాత్రం తప్పనిసరిగా సభ్యులు ఎవరి సీట్లలో వాళ్లు కూర్చోవాలి.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షద్వానాలు)

మాట్లాడేప్పుడు మాత్రం సభ్యులు వారి సీట్ల దగ్గర నుండే మాట్లాడడం మంచి సంప్రదాయం.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మః అధ్యక్షా, లీడర్ గారు చెప్పారు కాబట్టి మేము కూడా ఆ పద్ధతిలోనే వెళతాము. మేము కూడా ఎక్కడ పడితే అక్కడ కూర్చుంటాము. So, it seems he is advising us not to maintain discipline. దీనికి ఒక ప్రొసీజర్ ఉండదా? What is this Sir? The Hon'ble Members had declared that they were joining in some other party. మరల సపరేట్ గ్రూప్‌గా వాళ్లకు recognition ఇస్తారు. What is going on in the Legislative Council?

(అంతరాయం)

డా. బచల పుల్లయ్య (ఉపాధ్యాయ నియోజకవర్గం, కడప, అనంతపూర్ మరియు కర్నూలు)ః అధ్యక్షా, మేము కూర్చున్నందువల్ల గౌరవ సభ్యులకు ఏమైనా ఇబ్బంది ఉందా అను అడుగుతున్నాను.

SRI M.V.S SARMA : Yes, you have declared that you are the Members of the TDP and right now you are in another group.

డా. బచల పుల్లయ్య ః మేము కాదని చెప్పలేదు.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః ( పుల్లయ్య గారిని ఉద్దేశించి..) నేను ఛైర్మన్ గారిని అడిగాను. నేను మిమ్ములను అడగలేదు. ఏ పార్టీలో కావాలంటే ఆ పార్టీలో మీరు చేరండి. మాకేమి అభ్యంతరం లేదు.

డా. బచల పుల్లయ్య ః అధ్యక్షా, కూర్చోవచ్చని మంత్రి గారు చెప్పారు. ఏమీ ఇబ్బంది లేదని చెప్పారు.

SRI M.V.S SARMA : The Hon'ble Chairman should issue an order to the PRTU Members who are recently joined in TDP. మీరు దాని మీద ఒక ఆర్డర్ ఇవ్వాలి. ఈరోజు కాకపోయినా రేపు అయినా ఒక ఆర్డర్ ఇవ్వాలి.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు ః అధ్యక్షా, కౌన్సిల్లో గతంలో మేము ఏ రకంగా ఉన్నామో ఇప్పుడు కూడా ఆ రకంగానే ఉన్నాము. దయచేసి, క్వశ్చన్‌కు సంబంధించి మనం మాట్లాడుకుంటే మంచిది. ఇలాంటి విషయాలుంటే వేరే విధంగా మాట్లాడుకుంటే మంచిది. సంబంధం లేని విషయాలను హౌస్‌లో మాట్లాడమనేది భావ్యం కాదు.

Sri M.V.S SARMA: Please, give a ruling in this matter Sir. ఈరోజు కాకపోయినా రేపు అయినా ఇవ్వాల్సిన అవసరం ఉంది.

MR. CHAIRMAN ః I will take a note on this.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి (పట్టభద్రుల నియోజకవర్గం, ప్రకాశం, నెల్లూరు మరియు చిత్తూరు)ః అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు చాలా సులభంగా సమాధానాలు చెప్పారు. 1984 వ సంవత్సరంలో పేద, బడుగు, బలహీన వర్గాలకు ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లల కోసం ఈ యొక్క సాంఘిక సంక్షేమ హాస్టళ్లను గౌరవ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టి. రామారావు గారు ప్రవేశపెట్టారు. మంచి ఫలితాలు వచ్చాయి. 1991 తరువాతనే ఈ అడహాక్, కాంట్రాక్ట్ బేసిస్‌లో ఉపాధ్యాయులను నియమించారు. 1995వ సంవత్సరంలో జారీ చేసిన జీ.ఓ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి పీరియడ్‌లో ఆనాటి విద్యా శాఖ మంత్రి శ్రీ కడియం శ్రీహరి గారు ఆరోజు ఇప్పుడు మంత్రి గారు చెప్పిన ఫిగర్ కాకుండా ఇంకా ఎక్కువ మందినే రెగ్యులరైజ్ చేయడం జరిగింది. తరువాత, 2007 వ సంవత్సరంలో తిరిగి 34 మందిని రెగ్యులరైజ్ చేయడం జరిగింది. ఇప్పటికి కూడా ఈ అడహాక్ బేసిస్‌లో పనిచేస్తున్న వారు 12 మంది, కాంట్రాక్ట్ బేసిస్‌లో పనిచేస్తున్న మరో 70 మంది వరకు రెగ్యులరైజ్ చేయలేదు. తెలుగుదేశం మ్యానిఫెస్టోలోనే ఈ కాంట్రాక్టు, అడహాక్, అవుట్‌సోర్సింగ్, విద్యావాలంటీర్లను రెగ్యులరైజ్ చేస్తామనే వాగ్దానం ఉంది. దాని ప్రకారం చేయండి. ఈ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో అడహాక్, కాంట్రాక్ట్ బేసిస్‌లో పనిచేస్తున్న వారందరినీ రెండు దఫాలుగా రెగ్యులరైజ్ చేయాలి. వీరందరికి కూడా రిక్విజెట్ క్వాలిఫికేషన్లు ఉన్నాయి కాబట్టి వీరిని కచ్చితంగా రెగ్యులరైజ్ చేయాలి. దాని నుంచి కాస్త తప్పించుకునే విధంగా మంత్రి గారు సమాధానాలు చెప్పుతున్నారు. 20-25 సంవత్సరాల పాటు వాళ్లు విద్యారంగంలో చేసిన సేవలను, పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు అందించిన సేవలను దృష్టిలో పెట్టుకొని కచ్చితంగా వారిని సాధ్యమైనంత తక్కువ పీరియడ్‌లో రెగ్యులరైజ్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

డా. బచల పుల్లయ్య ః అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన అంశం. గురుకుల పాఠశాలకు సంబంధించిన అంశం వచ్చింది కాబట్టి సభ దృష్టికి, మీ దృష్టికి, మంత్రి గారి దృష్టికి కూడా ఒక చిన్న అంశాన్ని సప్లమెంటరీ రూపంలో తీసుకువచ్చేందుకు అనుమతించినందుకు ధన్యవాదాలు.

అధ్యక్షా, కడప జిల్లా రాజుపాలెం మండలం లోని ఎల్లాల అనే గ్రామంలో  ఉన్న గురుకుల పాఠశాలలో ఒక విచిత్రమైన సంఘటన జరిగింది. కడప జిల్లా అంతటా రాళ్లు, రప్పలే కనబడతాయి. మేము కాదనడం లేదు. అయితే చిన్న పిల్లల కళ్లల్లో నుంచి రాళ్లు వస్తున్న విషయం ఏమైనా ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థి, విద్యార్థినీ పిల్లల యొక్క కళ్లల్లో నుండి చిన్న, చిన్న రాళ్లు వచ్చే సందర్భం ప్రభుత్వ దృష్టికి ఏమైనా వచ్చిందా? వచ్చి ఉంటే ఏమి చర్యలు తీసుకున్నారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ రావెల కిషోర్ బాబు : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీనివాసులు రెడ్డి గారు అడహాక్ ఉద్యోగుల రెగ్యులరైజ్ గురించి అడిగారు కాబట్టి నేను దాని గురించే మాట్లాడాను. వారు మరల కాంట్రాక్టు గురించి కూడా అడిగారు కాబట్టి వారి గురించి కూడా నేను చెప్పదలచుకున్నాను.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి : అధ్యక్షా, తాత్కాలిక ప్రాతిపదికన అన్నప్పుడు అడహాక్ వస్తారు, కాంట్రాక్ట్ బేసిస్‌లో పని చేస్తున్న వారూ వస్తారు. ఐదు సంవత్సరాలు సర్వీసు చేసిన తరువాత రెగ్యులరైజ్ చేస్తామని ఆ నాడు వారికి వాగ్దానం కూడా చేశారు కాబట్టి రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాను.

ఉ. 10.40

శ్రీ రావెల కిషోర్ బాబు : అధ్యక్షా, 2007 వ సంవత్సరంలో కాంట్రాక్ట్ బేసిస్ మీద రిక్రూట్ అయిన 1243 మందిని రెగ్యులరైజ్ చేయడం జరిగింది. అప్పుడు 16 మంది మిగిలిపోయారు. ఖాళీలు లేకపోవడం వల్ల వారిని రెగ్యులరైజ్  చేయలేదు.  మరల 915 మందిని కాంట్రాక్ట్ బేసిస్‌లో రిక్రూట్ చేసుకోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రూరల్ పావర్టీ ఎలివేషన్ ప్రాజెక్టు క్రింద 2010-12 సంవత్సరాలలో ఈ నియమాకాలు జరిగాయి. వీరికి సంబంధించి రెగ్యులరైజ్ విషయమై ఇంకా ఎటువంటి ప్రతిపాదనలు లేవు. అటువంటి ప్రతిపాదనలు ఏమైనా వస్తే తప్పకుండా కన్సిడర్ చేస్తాము.

స్వర్గీయ ఎన్.టి. రామారావు గారు స్థాపించినటువంటి రెసిడెన్షియల్ స్కూల్స్ ఏవైతే ఉన్నాయో అవి చాలా బ్రహ్మాండంగా ఫలితాలనిస్తున్నాయి.  పదవ తరగతి ఫలితాలలో  రాష్ట్ర యావరేజ్ 88.62 శాతం ఉంటే  మన గురుకుల పాఠశాలల్లో 91.15 శాతం ఉంది. ఇంటర్మీడియట్‌లో స్టేట్ యావరేజ్ 65.57 శాతం ఉంటే మన గురుకుల పాఠశాలల్లో 85.04 శాతం ఉంది. గురుకుల పాఠశాలకు చెందిన  పూర్ణ, ఆనంద్ అనే ఇద్దరు పిల్లలు ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి రికార్డు స్థాపించారు. ఐఐటీలకు వెళ్లుతున్నారు. చాలా ఉన్నతమైన విద్యను అభ్యసిస్తున్నారు. ఈ గురుకుల పాఠశాలలు చాలా చక్కగా పనిచేస్తున్నాయి.

గౌరవ సభ్యులు పుల్లయ్య గారు అడిగినటువంటి కడప జిల్లా రాజుపాలెం మండలంలోని ఎల్లాల గ్రామంలో ఉన్న గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల కళ్లలోనుండి చిన్న, చిన్న రాళ్లు వస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి రాలేదు. దానిని  తప్పకుండా  పరిశీలిస్తాము.

డా. బచల పుల్లయ్య : అధ్యక్షా, ఈ విషయం కలెక్టర్ గారి దృష్టికి వచ్చింది. జె.సి. గారి దృష్టికి వచ్చింది. మొన్ననే వాళ్లను పరీక్షించారు. దయచేసి ఈ విషయాన్ని పరిశీలించండి.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : అధ్యక్షా, ఇంత చక్కటి ఫలితాలు ఇస్తున్న వారికి రెగ్యులరైజ్ చేస్తామనే వాగ్దానం ప్రభుత్వం దగ్గర నుండి రాలేదు. షెడ్యూల్డ్ ట్రైబ్‌కు చెందిన పూర్ణ అనే అమ్మాయి యొక్క ప్రతిభను ప్రోత్సహించిన వారిలో ఈ కాంట్రాక్ట్ టీచర్లు కూడా ఉన్నారు. దీనిలో అడహాక్ టీచర్ల యొక్క ప్రత్యేకత కూడా ఉంది. ఆనాడు ఉన్న నిబంధనల ప్రకారం ఐదు సంవత్సరాలు సర్వీసు చేసిన వారిని కచ్చితంగా రెగ్యులరైజ్ చేయాలి. తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టోకు కూడా న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ఇక్కడ రెండు అంశాలున్నాయి. ఒకటి, కాంట్రాక్ట్, అడహాక్ బేసిస్‌లో పని చేస్తున్న వారు. రెండవది అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ గురించి. కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ విషయమై పరిశీలించడానికి ఒక మంత్రివర్గ ఉప సంఘాన్ని వేసి టోటల్‌గా ఎగ్జామిన్ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకోవడం జరిగింది. త్వరలోనే మంత్రివర్గ ఉపసంఘం ఎగ్జామిన్ చేస్తుంది. వారు ఇచ్చిన నివేదిక ఆధారంగా ఒక నిర్ణయం తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ నియమాకాలలో చాలాచోట్ల ఇరెగ్యులారిటీస్ జరిగాయి. వాటిని కూడా ఎగ్జామిన్ చేస్తున్నాము. ఎవరెవరిని , ఎక్కడెక్కడ అపాయింట్ చేశారనే విషయాన్ని ఎగ్జామిన్ చేస్తున్నాం. ఆ ప్రక్రియ పూర్తయిన పిదప తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది.

## నాగాయలంకలో క్షిపణి పరీక్షా పరిధి

ప్రశ్న నెం. 7452 (13)
శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) కృష్ణా జిల్లా నాగాయలంకలో క్షిపణి పరీక్ష రెంజ్‌ని ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?

ఆ) అయితే, రాష్ట్ర ప్రభుత్వం ఇందుకోసం కేటాయించే భూమి విస్తీర్ణం ఎంత?

గౌరవనీయులైన అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి (శ్రీ బి. గోపాలక్రిష్ణారెడ్డి):

అ) లేదండీ. అయితే, రక్షణ విభాగంలో వినియోగించిన వివిధ రకాల పరికరాలను పరీక్షించడం కోసం పరీక్ష స్థలం ఏర్పాటుకు ఆ స్థలానికి అప్రోచ్ రోడ్డు వేయడానికి, రక్షణ శాఖ ప్రాజెక్టుకు సంబంధించిన పరిశోధన మరియు అంతేగాక అభివృద్ధి కార్యకలాపాలను నిర్వహించడానికి రక్షణ శాఖ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఓ) ఒక ప్రతిపాదనను సమర్పించింది.

ఆ) సదరు ప్రయోజనం కోసం 1980, అటవీ (సంరక్షణ) చట్టం క్రింద మళ్ళించవలసిన భూవిస్తీర్ణం 154.42 హెక్టార్లు (381.61ఎకరాలు) గా ఉంది.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, ఈ స్థలాన్ని డిఆర్‌డిఓకు అప్పగించేటప్పుడు అక్కడున్నటువంటి మత్స్యకారులు కాని, స్థానికులు కాని ఉపాధి కోల్పోకుండా ఏమైనా చర్యలు తీసుకున్నారా? రెండవది, అక్కడున్నవంటి వన్యప్రాణులకు రక్షణ కల్పించే చర్యలు ఏమైనా తీసుకున్నారా?

శ్రీ కె.యస్. లక్ష్మణరావు : అధ్యక్షా, మంత్రి గారు భూసేకరణ విషయంలో అటవీ భూమి గురించి మాత్రమే చెప్పారు. అయితే, ప్రజల భూమి దానిలో ఏమైనా సేకరించేది ఉందా? అలాగే, గ్రామాలను ఏమైనా ఖాళీ చేయించే పరిస్థితి ఏమైనా ఉందా? ఒకవేళ పౌరుల భూమి సేకరించేటట్లయితే దానిని ఏ విధంగా చేయబోతున్నారో తెలియజేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బి. గోపాలక్రిష్ణారెడ్డి : అధ్యక్షా, డిఆర్‌డిఓకు జిల్లా కలెక్టర్ గారు ఇప్పటికే భూమిని ఇచ్చేశారు. ఆ విధంగా ఇచ్చిన తరువాత అది రెవెన్యూ భూమి కాదు అటవీ భూమి అని తెలిసింది. అటవీ భూమి అయినందున ఫారెస్ట్, ఎన్విరాన్‌మెంట్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి అనుమతి కోసం పంపించాలి. రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఎటువంటి పెండింగ్ లేదు. ది.16.06.2014లోనే క్లియరెన్స్ ఇవ్వడం జరిగింది. ల్యాండ్ ఏదైతే ఇచ్చారో దాని క్లియరెన్స్ గురించి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించబడ్డాయి. ఈ విషయం అక్కడ పెండింగ్‌లో ఉంది. కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతి రాగానే వారికి ఇవ్వడం జరుగుతుంది.

ప్రజలకు సంబంధించిన భూమి ఏమైనా ఉందా అని అంటే ఆ విషయం అటవీ శాఖ చెప్పేది కాదు. ప్రైవేటు వ్యక్తుల భూమి అన్నప్పుడు రెవెన్యూ శాఖకు సంబంధించిన అంశం. దాని గురించి రెవెన్యూ శాఖ వాళ్లు చెప్పాలి.

## అసంఘటిత కార్మికుల సంక్షేమం

ప్రశ్న నెం. 7369 (14)
సర్వశ్రీ శ్రీ మహ్మద్ జాని, రుద్రరాజు పద్మరాజు, ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో భవన నిర్మాణ పనులలో నిమగ్నమై ఉన్న అవ్యవస్థీకృత కార్మికుల జిల్లావారీ వివరాలు ఏమిటి?
ఆ) ప్రమాదాలకు ఇస్తున్న ఎక్స్‌గ్రేషియాను పెంచడానికి, గృహాలు, ఉపాధిని సమకూర్చేందుకు ప్రభుత్వం వద్ద ఏవైనా ప్రతిపాదనలు ఉన్నాయా?
ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి (శ్రీ కింజరపు అచ్చన్నాయుడు) :

అ) రాష్ట్రంలో నమోదైన మొత్తం భవనాలు, ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంఖ్య 13,97,649గా ఉంది. జిల్లాల వారీగా వివరాలను తెలిపే పట్టికను సభా సమక్షంలో ఉంచడమయింది.
ఆ) లేదండీ.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

## ప్రశ్న నెం.7369 (ఎ) ఖండానికి సమాధానం

జిల్లా వారీగా రాష్ట్రంలోని భవన నిర్మాణ పనులలో నిమగ్నమైన ఉన్న అవ్యవస్థీకృత కార్మికుల వివరాలు, భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ మండలి నమోదు చేసిన వివరాల పట్టిక :

| వరుస సంఖ్య | జిల్లా పేరు | నమోదైన భవన నిర్మాణ రంగ కార్మికుల సంఖ్య |
|---|---|---|
| 1. | విశాఖపట్టణం | 1,49,654 |
| 2. | శ్రీకాకుళం | 1,14,298 |
| 3. | విజయనగరం | 76,179 |
| 4. | తూర్పు గోదావరి కాకినాడ | 1,91,517 |
| 5. | పశ్చిమ గోదావరి ఏలూరు | 1,61,506 |
| 6. | కృష్ణా | 1,66,176 |
| 7. | గుంటూరు | 1,42,115 |
| 8. | ప్రకాశం ఒంగోలు | 65,426 |
| 9. | నెల్లూరు | 54,360 |
| 10. | కర్నూలు | 59,659 |
| 11. | అనంతపురము | 39,986 |
| 12. | కడప | 47,280 |
| 13. | చిత్తూరు | 1,38,493 |
| | మొత్తం | 13,97,649 |

శ్రీ మహ్మద్ జాని : అధ్యక్షా, రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులు 14 లక్షల వరకు ఉన్నారని చెప్పారు. ఇటీవలనే చెన్నైలో ఇన్సిడెంట్ జరిగింది. ఆ సంఘటనకు గురైన వారికి మన ప్రభుత్వం ఉదారంగానే నష్టపరిహారం చెల్లించింది. ఈ రాష్ట్రంలో ఉన్న భవన నిర్మాణ కార్మికులు చనిపోతే నష్టపరిహారం ఎందుకు ఇవ్వదు అనే విషయాన్ని గౌరవ మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావు : అధ్యక్షా, మన రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన సంక్షేమ బోర్డుకు సెస్సు ద్వారా ఎంత డబ్బు వచ్చిందనే విషయాన్ని గౌరవ మంత్రివర్యులు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

రెండవది, మంత్రి గారికున్న ప్రత్యేక అధికారాలను వినియోగించి మన రాష్ట్రానికి సంబంధించినటువంటి భవన నిర్మాణ కార్మికులు ఇతర రాష్ట్రాలలో ఏదైనా దుర్ఘటనకు గురై ప్రాణాలు కాని, అవయవాలు కాని కోల్పోయిన నేపథ్యంలో ఈ ఫండ్ నుండి శాంక్షన్ చేసే అధికారం ఉంది. అదే విధంగా చెన్నైలో మరణించిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా కన్సిడర్ చేసి వారికి మేలు చేసే అవకాశం ఉందా?

మూడవది, మన రాష్ట్రంలో రాబోతున్న భవన నిర్మాణాలు, వాటికి సంబంధించిన వాల్యూ లక్షల కోట్లాది రూపాయలుగా ఉంది. వాటిలో ఒక శాతం సెస్సును కార్మికుల వెల్ఫేర్ ఫండ్‌కు ఇవ్వాల్సిన అవసరముంది. లక్షలాది కోట్ల రూపాయలతో నిర్మాణాలు రాబోతున్న రోజుల్లో ఈ సెస్సును వసూలు చేయడానికి ప్రభుత్వం వైపు నుండి గాని, మంత్రి గారి వైపు నుండి కాని ఏమైనా చర్యలు తీసుకుంటారా? ఏదైతే అడ్వైజరీ కమిటీ ఉందో దానిలో కార్మికుల యొక్క ప్రాతినిధ్యాన్ని కల్పించడానికి చర్యలు ఏమైనా తీసుకున్నారా అని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులు నూతనంగా ఏర్పడినటువంటి నవ్యాంధ్రప్రదేశ్‌లో దాదాపు 14 లక్షల మంది ఉన్నారని గౌరవ మంత్రి గారు చెప్పారు. దీనికి సంబంధించి ప్రమాద వశాత్తు సంఘటనలు జరిగినప్పుడు వారికి ఏ విధమైన నష్ట పరిహారం ఇవ్వడం లేదనే విషయాన్ని మంత్రి గారు చెప్పడం చాలా శోచనీయం. ప్రక్క రాష్ట్రంలో ఈ విధమైన ప్రమాదాలు జరిగినప్పుడు నష్టపరిహారం మనం ఇస్తున్నప్పుడు మన రాష్ట్రంలో ఉన్న మన వారికే ఇవ్వకపోవడమనేది అత్యంత దయనీయమైన, గర్హనీయమైన విషయమని తెలియజేస్తున్నాను.

ఇదివరలోనే ఈ అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులు ఎవరైతే భనన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి సంబంధించి సర్కారు సమ్మన్లు కూడా ఉన్నాయి. అసంఘటిత రంగంలో పని చేస్తున్న భవన నిర్మాణ కార్మికుల నుంచి రోజుకు ఒక రూపాయి చొప్పున వసూలు చేసి ప్రమాదాలు సంభవించినప్పుడు వారికి కచ్చితంగా నష్టపరిహారం ఇస్తున్న సంఘటనలు మనం చూశాం. మరి మేము ఏమీ ఇవ్వడం లేదని మంత్రి గారు ఇక్కడ చెప్పుతున్నారు. దానిని కన్సిడర్ చేయడం లేదా అని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : అధ్యక్షా, మంత్రి గారి సమాధానం సరిగా లేదని గౌరవ సభ్యులు అంటున్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చే నష్టపరిహారాన్ని పెంచే ఆలోచన ఏదైనా ఉందా అంటే లేదని చెప్పాను. నష్టపరిహారాన్ని ఇస్తున్నాం.

గౌరవ సభ్యులు అడిగిన విధంగా, రాష్ట్రం విడిపోయిన తరువాత 13 జిల్లాలకు సంబంధించి రూ.820 కోట్లు బిల్డింగ్ సెస్సు ఉంది. ఈ కార్మికలు చనిపోతే ఈ పథకం క్రింద 15 రకాల స్కీంలను ఇప్పటికే అమలు జరుపుతున్నాం. దీనిని పెంచే ఆలోచన ఉందా అంటే లేదు, మేము ఆలోచన చేస్తున్నామని చెప్పాను. ప్రమాద వశాత్తు ఎవరైనా భవన నిర్మాణ కార్మికులు చనిపోతే ఇప్పటివరకు రూ.2 లక్షలు నష్టపరిహారంగా ఇస్తున్నాం.

ఉ.10.50

శ్రీ కె. అచ్చెన్నాయుడు: దీన్ని ఇంకా ఏ రకంగా పెంచాలి. పెంచినా సరే కొన్ని సార్లు ఉపయోగం లేకుండా పోతోంది. 5 లక్షల రూపాయల వరకు ఆర్థిక సాయాన్ని పెంచి, వాళ్లకిస్తే కూడా ఉపయోగంలోకి రాకుండా అయిపోతోంది కాబట్టి, దీన్ని వేరే రూపంలోకి తీసుకువచ్చి, ఆ మొత్తాన్ని ఒకచోట డిపాజిట్ చేసి నెలకు కనీసం వెయ్యో, రెండు వేలో పెన్షన్ రూపంలో వారికి అందేలా చెయ్యాలనేది మా ముందున్న ఆలోచన. అదే విధంగా సభ్యులు అడిగిన విధంగా వన్ పర్సంట్

సెస్‌ని కూడా కలెక్ట్ చేయాలి. స్టాఫ్ చాలా తక్కువగా ఉన్నారు. నేను మంత్రి అయిన తరువాత ఎక్కడైతే ఈ కన్‌స్ట్రక్షన్ పనులు ఉన్నాయో.. పంచాయతీరాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ తదితర శాఖల మంత్రులకు, ముఖ్య కార్యదర్శులకు లేఖలు వ్రాశాను. మీ దగ్గర మొత్తం వివరాలన్నీ ఉంటాయి కాబట్టి, బిల్లు ఇచ్చేటప్పుడే ఆటోమ్యాటిక్‌గా అకౌంట్‌కి డబ్బులు వచ్చే విధంగా చర్యలు తీసుకోమని వారిని ఆదేశించడం జరిగింది. తప్పనిసరిగా ఈ రాష్ట్రంలో ఇంకా కొంతమంది సెస్ చెల్లించాల్సిన అవసరముంది. సెస్ చెల్లింపుల విషయంలో కొంతమంది కోర్టులకు వెళ్లి స్టే తెచ్చుకోవడం కూడా జరిగింది. వాటికి సంబంధించి లీగల్‌గా కూడా మాట్లాడుతున్నాం.

ఈ ఫండ్స్ ఏవైతే ఉన్నాయో వాటితో కార్మికులకు అన్ని రకాలుగా ప్రయోజనం కల్పించేందుకు 11 రకాల స్కీమ్స్ అమలు చేస్తున్నాము. వాటిలో భాగంగా ప్రమాద వశాత్తూ మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు రూ.2 లక్షలు ఆర్థిక సాయంగా చెల్లిస్తున్నాము. శాశ్వతంగా అంగవైకల్యానికి గురైన వ్యక్తికి చిన్న ప్రమాదమైతే రూ.25,000/-, పెద్ద ప్రమాదమైతే రూ.2,00,000/- వరకు చెల్లిస్తున్నాము. సహజ మరణం సంభవిస్తే రూ.30,000/- ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నాము. గర్భిణీ స్త్రీలకు ప్రసూతి సహాయం క్రింద రూ.10,000/- ఇస్తున్నాము. జబ్బులు, తాత్కాలిక కారణాల వల్ల ఎవరైనా ఇబ్బందులు పడుతుంటే వాళ్లకి రూ.4,500/- ఇస్తున్నాము. మరణించినటువంటి కార్మికులకు అంత్యక్రియల నిమిత్తం రూ.10,000/- ఇస్తున్నాము. కార్మికుల్లో శిక్షణ మరియు వృత్తి నైపుణ్యాన్ని పెంచడానికి గాను ఒక్కొక్క కార్మికుడికి సంవత్సరానికి రూ.8000/- ఇస్తున్నాము. జాతీయ పెన్షన్ పథకం క్రింద రూ.3000/- ఇస్తున్నాము. కార్మిక సంఘంలో సభ్యుడిగా ఉన్న వారి పిల్లల వివాహానికి గాను రూ.10,000/- ఇస్తున్నాము. ఈ మొత్తాన్ని ఇంకా పెంచి, కార్మికులకు అన్ని విధాలా ఉపయోగపడాలనే కారణంతో తప్పనిసరిగా చర్యలు తీసుకుంటున్నాము. ఈ ఫండ్‌ని సరైన పద్ధతిలో ఉపయోగించి, ఏ ఉద్దేశంతో అయితే ఆ ఫండ్ ఏర్పాటు చేయడం జరిగిందో, ఆ ఉద్దేశం నెరవేరేటట్లుగా, తప్పనిసరిగా ప్రతి ఒక్క కార్మికుడికి ఆ విధంగా సాయం చేస్తామని సభ్యులకి తెలియజేస్తున్నాను.

డా. బచ్చల పుల్లయ్య: అధ్యక్షా, ఒక్క నిమిషం... ముఖ్యమైన సమస్య మీద మంత్రి గారు సమాధానమివ్వాలి. కార్మిక సంఘాలకు సలహా సంఘంలో ప్రాతినిధ్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారా?

శ్రీ కె. అచ్చెన్నాయుడు: పాత పద్ధతిలో ఆ విధంగా కార్మికులకు ప్రాతినిధ్యం కల్పించే అవకాశం లేదు. అయితే, తప్పనిసరిగా మాట్లాడి ఏ మాత్రం అవకాశం ఉన్నా చూస్తాము. అందులో తప్పేం లేదు. వాళ్లు కూడా సలహా సంఘంలో భాగస్వాములుగా ఉంటే సక్రమమైన పద్ధతిలో పథకాలు అమలు జరగడానికి అవకాశముంటుంది కాబట్టి, ఈ పాయింట్‌ని కూడా క్రైటీరియాలోకి తీసుకుని వీలైనంత వరకు ప్రయత్నం చేస్తాము.

## చేనేత సహకార సంఘాలలో అక్రమాలు

ప్రశ్న నెం. 7458 (15)

శ్రీ అంగర రామ మోహన్, ఎం.ఎల్.సి. (స్థానికసంస్థలు, పశ్చిమ గోదావరి)

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని నేతకారుల సహకార సంఘాలలో ఏమైనా అక్రమాలు జరిగాయా?

ఆ) అయితే, వాటి వివరాలేమిటి?

ఇ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి (శ్రీ కొల్లు రవీంద్ర)

అ ) అవునండీ.

ఆ & ఇ) రాష్ట్రంలో 7 జిల్లాలలోని 145 సంఘాలపై ఆరోపణలు అందాయి. వాటిలో ఎక్కువగా అనంతపురము జిల్లాకు చెందినవి. 1964, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టంలోని 2వ విభాగం ప్రకారం 142 సంఘాలపై విచారణకు ఆదేశించడమయింది. 1964, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టంలోని 52వ విభాగం ప్రకారం 3 సంఘాలపై తనిఖీకి ఆదేశించడమయింది.

అనంతపురము జిల్లాలోని 3 సంఘాలకు సంబంధించి నివేదికలు ప్రభుత్వానికి అందాయి. మిగిలిన 142 సంఘాలకు సంబంధించి నివేదికలు అందవలసి ఉన్నది. ఈ విషయంలో తన జిల్లా నివేదికలను వెంటనే పంపవలసిందిగా అనంతపురము జిల్లా కలెక్టరును కోరడమయింది.

శ్రీ అంగర రామ్మోహన్ః అధ్యక్షా, చేనేత సొసైటీల విషయంలో చాలా చోట్ల బోగస్ సొసైటీలు కేవలం కాగితాల వరకే పరిమితమయ్యి, చేనేత కార్మికులకు దక్కవలసినటువంటి సబ్సిడీలు గాని, సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చే క్యాష్ క్రెడిట్ గాని, వాళ్లు బ్యాంకుల దగ్గరే అడ్జస్ట్ అయ్యేలా వాడుకుంటున్న విషయాలు చాలా వెలుగులోకి వస్తున్నాయి. వీటి మీద తక్షణమే చర్యలు తీసుకుని, నిజమైన చేనేత కార్మికులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ మెట్టు గోవిందరెడ్డి (స్థానికసంస్థలు, అనంతపురం)ః అధ్యక్షా, ఇక్కడ మంత్రిగారున్నారు. లాస్ట్ వీక్ పేపర్లో కూడా వచ్చింది. అనంతపురం జిల్లాలో ఒక సహకార సంఘం కోటి రూపాయలు స్వాహా చేసిన విషయం పెద్ద అక్షరాలతో జిల్లా పేపర్లో వచ్చింది. దాని గురించి ఏమన్నా మీ నోటీసుకి వచ్చిందా? అనంతపురం జిల్లా చాలా వెనుకబడిన జిల్లా. ఎక్కువ మంది చేనేత కార్మికులు అక్కడ పని చేస్తున్నారు. చాలా అన్యాయం జరుగుతోంది. కూలీ రావడం లేదు. సెంట్రల్ గవర్నమెంట్ ద్వారా వచ్చే ఫండ్స్‌ను ఈ సహకార సంఘాలు స్వాహా చేస్తున్నాయి. మొత్తం 142 సంఘాలకు గాను, కేవలం 3 సంఘాలకు సంబంధించి మాత్రమే నివేదికలు వచ్చాయంటే, చాలా వెనుకబడ్డ పరిస్థితి ఉంది. కాబట్టి, ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా వాటి పైన రిపోర్టు తెప్పించి, కఠినమైన చర్యలు తీసుకుంటే తప్ప న్యాయం జరగదు. కోటి రూపాయల స్వాహా విషయం మీ నోటీసుకి వచ్చిందా? వస్తే, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ చడిపిరాళ్ల నారాయణ రెడ్డి (స్థానికసంస్థలు, వై.ఎస్.ఆర్. కడప)ః అధ్యక్షా, చేనేత సొసైటీలకు రుణ మాఫీ ప్రకారం రుణ మాఫీ జరిగింది. కానీ, ఆ సొసైటీలకు బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదు. నాబార్డు వారి గైడ్‌లైన్స్ ఉన్నా కూడా చేనేత కార్మికులకు వ్యక్తిగత రుణాలివ్వడం లేదు. సొసైటీల్లేవు. ముఖ్యంగా కడప జిల్లాలో 174 సొసైటీలకు గాను, 31 సొసైటీలకు మాత్రమే రుణాలిచ్చారు. మిగతా సొసైటీలకు నాబార్డు గైడ్‌లైన్స్ ఉన్నా కూడా ఇవ్వడం లేదు. తమరి ద్వారా మంత్రి గారికి మనవి చేసేదేమంటే, తిరిగి ఆ సొసైటీలకు రుణాలు మంజూరు చేయాలని కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్రః అధ్యక్షా, ఏవైతే 962 సొసైటీలున్నాయో, వాటిల్లో 450 మాత్రమే వాస్తవానికి పనిచేస్తున్నాయి. ఇలా ఎక్కడైనా సొసైటీలు బోగస్‌వి ఉన్నాయంటే, మా దృష్టికి వస్తే, వాటి మీద ఎంక్వైరీ చేయడం జరుగుతోంది. మొన్న ధర్మవరం ఇష్యూ కూడా మా దృష్టికి వచ్చింది. స్థానిక శాసన సభ్యులు అక్కడికి వెళ్లి ఆకస్మిక తనిఖీ చేశారు. తప్పకుండా దాని మీద విచారణ జరిపి చర్యలు తీసుకుంటాము.

శ్రీ అంగర రామ్మోహన్‌ః అధ్యక్షా, చేనేత కార్మికుల పరిస్థితులు దుర్భరం గనుక, 'యార్న్' కూడా సబ్సిడీ మీద ఇచ్చే అవకాశముంటే బాగుంటుంది.

శ్రీ కొల్లు రవీంద్రః అధ్యక్షా, ఆల్‌రెడీ సొసైటీలకు యార్న్ ఇవ్వడం జరుగుతోంది. ఇవే కాకుండా క్లస్టర్స్ కూడా ఏర్పాటు చేసి, సొసైటీల్లోని సభ్యులకు కూడా క్లస్టర్స్ ద్వారా ప్రభుత్వ పథకాల క్రింద సహాయమందించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

MR.CHAIRMAN: Question No.6 postponed at the request the Member.

## <u>చిట్‌ఫండ్ కంపెనీలు</u>

ప్రశ్న నెం.7464 (17)
శ్రీమతి నన్నపనేని రాజకుమారి, ఎం.ఎల్.సి. (శాసనసభ నియోజకవర్గం)

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి, హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో మోసం చేసిన చిట్ ఫండ్ కంపెనీలపై నమోదైన కేసుల వివరాలేమిటి ;
ఆ) రాష్ట్రంలోని చిట్ ఫండ్ కంపెనీలను క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి, హోం శాఖ మంత్రి (శ్రీ నిమ్మకాయల చినరాజప్ప):

అ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం 137 కేసులు నమోదయ్యాయి. వీటిలో 79 కేసులలో విచారణ పెండింగులో ఉండగా, 58 కేసులు దర్యాప్తులో ఉన్నాయి. దర్యాప్తులో ఉన్న 58 కేసులకు గాను కంపెనీలకు వ్యతిరేకంగా 20 కేసులు ఉన్నాయి. వాటిలో రూ.1 కోటికి పైగా మోసంతో ప్రమేయం ఉన్న 20 కేసుల నుండి 7 కేసులను స్వాధీనం చేసుకోవడానికి ఆంధ్రప్రదేశ్ సిఐడి ఉత్తరువులు జారీ చేసింది.
అనుబంధం -I, II లలో కేసుల వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఆ) చిట్ ఫండ్‌ల విషయాలపై 26-07-2014 వ తేదీన డిజిపి, ఎపి, అదనపు డిజిపి, సిఐడి, ఎపిలతో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సమావేశం నిర్వహించి, కేసుల స్థితిని సమీక్షించారు. రాష్ట్రంలో అక్రమంగా నడుస్తున్న చిట్‌ఫండ్ కంపెనీలపైన ప్రభావం పడాలనే దృష్టితో సిఐడిచే మరింత క్షుణ్ణంగా, చురుకుగా దర్యాప్తును చేపట్టడానికి దర్యాప్తులో ఉన్న కేసులను నిశితంగా పర్యవేక్షించడానికి వీలుగా 7 కేసులను స్వాధీనం చేసుకోవాలని సమీక్షా సమయంలో ఆదేశాలను జారీ చేయడమయింది.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అధ్యక్షా, హోం మంత్రి గారు రాష్ట్రంలో మోసం చేసిన చిట్‌ఫండ్ కంపెనీలపై నమోదు చేసిన కేసుల వివరాలను ఇచ్చారు. అట్లాగే, రాష్ట్రంలోని చిట్‌ఫండ్ కంపెనీలను క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటని అడిగితే, ఆఫీషియల్స్ కూర్చుని సమీక్షించారు... దర్యాప్తులో వున్న ఇతర కేసులను నిశితంగా పర్యవేక్షించడానికి వీలుగా 7 కేసులను స్వాధీనం చేసుకోవాలని సమీక్షా సమయంలో ఆదేశాలను జారీ చేయడమంది....

(ఈ సందర్భంగా కొందరు సభ్యులు శ్రీమతి నన్నపనేని రాజకుమారి గారు చాలా నిదానంగా మాట్లాడుతున్నారని అన్నారు)

SRI C. RAMACHANDRAIAH: She is not feelling well today. .

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్‌ః మామూలుగా మీ గొంతు ఠంగ్, ఠంగ్ మని వినిపిస్తుంది కదా....

ఉ. 11.00

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః అధ్యక్షా, ఈ ప్రశ్నకు హోంమంత్రిగారు చాలా సింపుల్‌గా అధికారులతో సమావేశమవడం జరిగిందని సమాధానం చెప్పారు. విశాఖపట్నం, విజయనగరం, ప్రకాశం కర్నూలు, గుంటూరు జిల్లాలలో వరుస క్రమంలో చూస్తే విశాఖపట్నంలో ఇటువంటి మోసాలు ఎక్కువగా జరిగాయి. చిట్‌ఫండ్ కంపెనీలన్నీ చీట్ కంపెనీలుగా తయారయ్యాయి. సాధారణంగా అవసరానికి వెంటనే డబ్బులు అందుతాయి కాబట్టి సామాన్యులు, అతి సామాన్యులు ఈ కంపెనీలకు ఆకర్షితులవుతారు. అయితే, వాటికి రిజిస్ట్రేషన్ అయ్యాయా లేదా, వీళ్ల మోసం చేసే వ్యక్తులా కాదా అనే ఆలోచన కూడా వాళ్లకు ఉండదు. బ్యాంకులను జాతీయం చేశామని పెద్దలు చెబుతున్నారు కానీ, ఆ బ్యాంకులన్నీ బడా బడా పారిశ్రామిక వేత్తలకు ఉపయోగపడుతున్నాయి గానీ, సామాన్య ప్రజానీకం బ్యాంకు దరిదాపులకు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొని ఉన్నమాట వాస్తవం. పెద్దపెద్ద వాళ్లు వేలాది కోట్లు ఎగ్గొట్టినా పట్టించుకోరు. గత పది సంవత్సరాలుగా మనం గమనిస్తే, చిన్నా చితక కంపెనీలు బోర్డులు తిప్పేసి డబ్బులు ఇవ్వకుండా వెళ్లిపోతే సామాన్య ప్రజలు లబోదిబోమని మొత్తుకోవడం మనకు తెలుసు. ఈ సభద్వారా మంత్రిగారిని నేను కోరేదేమంటే – ఒక సామాన్య కుటుంబం నుండి వచ్చిన వ్యక్తిగా ఈ స్థాయికి వచ్చిన మంత్రిగారికి సామాన్యుల సాధకబాధకాలు తెలుసు. కాబట్టి, సామాన్య, మధ్యతరగతి ప్రజలకు మేలు జరిగే విధంగా మూసి వేసిన కంపెనీలపై సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ప్రజల డబ్బు తీసుకుని ఉడాయిస్తున్నవాళ్లు చాలామంది బినామీ పేర్లు పెట్టుకుని వాటిని ఆస్తులుగా మార్చుకుంటున్నారు. ఆ డబ్బును ఎలాగైనా రాబట్టి, మోసపోయిన కుటుంబాలకు ఇప్పించేవిధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప ః ఈ విషయంపై కఠినమైన చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతోనే ఈ కేసును మేము సిఐడికి అప్పచెప్పడం జరిగింది. ఎక్కువగా అన్ రిజిస్టర్డ్ కంపెనీలలో ప్రజలు డబ్బులు కట్టి మోసపోతున్నారు. దీనిపై ప్రజలలో అవగాహన తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉన్నది. పోలీసు కేసులకు సంబంధించి ఈ విషయంలో మేము సీరియస్‌గా స్పందించడం జరుగుతుందని నేను గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీమతి పమిడి శమంతకమణి (శాసనసభ నియోజకవర్గం): చిట్‌ఫండ్ కంపెనీలు ఏ విధంగా మోసం చేస్తున్నాయనేదానిపై మనం ఈ సభలో గతంలో కూడా చర్చించుకోవడం జరిగింది. అప్పుడు ఉన్న హోం శాఖ మంత్రిగారు సమాధానం చెప్పినా కూడా వాస్తవంగా అవి అమలు జరగలేదు. ఉదాహరణకు అనంతపురం జిల్లాలో అక్షయగోల్డ్ అనే చిట్‌ఫండ్ కంపెనీ ఉండేది. ఆందుకు సంబంధించిన ఎమ్.డి గారి ఆస్తులు సీజ్ చేశామని సిఐడి వారు చెప్పారు. సీజ్ చేసిన ఆస్తులను ఏజెంట్లకు ఇస్తే వారు మోసపోయిన కుటుంబాలకు అందచేస్తారు. ఎమ్.డి గారు వేరే చోట ఉన్నారు, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న సబ్ ఏజెంట్లు ఇప్పుడు ఇరుక్కుపోయారు. వారు కుటుంబాలను కూడా వదులుకు వేరేచోట తలదాచుకుంటున్నారు. ప్రభుత్వాన్ని అడిగితే మీ ఎస్.పి.ని అడగండి, కేసు పెట్టండి అంటారు. ప్రజలు కేసులు పెట్టి ఎక్కడ తిరుగుతారు? అందుకని వాళ్లు ఏజెంట్ల దగ్గరకు వెళ్లి వాళ్లను వేధించడం జరుగుతున్నది. సీజ్ చేసిన ఆస్తులను చిట్‌ఫండ్ కంపెనీలను నమ్మి చేరిన సబ్ ఏజెంట్లకు ఇచ్చి మోసపోయిన కుటుంబాలకు న్యాయం చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య : సార్, ప్రస్తుత అంశం దేశవ్యాప్తంగా ఉన్నది. దీనిపై రెగ్యులరైజేషన్ ఫైనాన్స్ మినిస్టరుగారి ఆధ్వర్యంలో మరియు ఇన్వెస్టిగేషన్‌కు సంబంధించి హోంశాఖ మంత్రిగారి ఆధ్వర్యంలో జరుగుతాయి. 2012లో ఇచ్చిన ఫిర్యాదులు ఇప్పటికీ ఇంకా పూర్తవలేదు. ఇంత జాప్యం ఎందుకు జరుగుతున్నదంటే – చిట్‌ఫండ్ కంపెనీ నడిపే వ్యక్తులకు గానీ, కంపెనీ వాళ్లకు బాగా డబ్బు సమకూరుతుంది. కానీ, చిట్స్ కట్టిన వందలాదిమంది పోలీసుల దగ్గరకు వెళ్లి వాళ్ల దగ్గర పర్స్యూ చేసే కెపాసిటీ గానీ, వాళ్ల palms grease చేసే capacity గానీ ఉండదు. మోసం చేసినవాళ్ల దగ్గర డబ్బులు ఎక్కువ ఉంటాయి కాబట్టి వాళ్లు పోలీసులను ఇన్‌ఫ్లూయన్స్ చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. మా జిల్లాలో కూడా రెండు, మూడు కేసులు ఇటువంటివి చూశాము. కాబట్టి, వీటిపై సత్వరమే చర్యలు తీసుకోవాలి.

చిన్నవాళ్లే కాకుండా సహారా గ్రూప్ అధిపతి సుబ్రతోరాయ్ వంటి వాళ్లు కూడా ఈ విధంగా మోసం చేసి జైల్లో ఉన్నారు. కొన్ని వేల కోట్ల రూపాయలతో విదేశాలలో హోటల్స్ కట్టారు. ఈ సందర్భంగా ఆర్థికశాఖామంత్రిగారిని నేను అడిగేదేమంటే ఇటువంటి వాటిపై existing laws సరిపోవా? లేకపోతే, come out with new Legislation, have stringent laws. వీటిపై సీరియస్ యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను. ఇన్‌క్లూజివ్ బ్యాంకింగ్ అని చెబుతున్నా కూడా పిల్లల చదువులు, పెళ్లిళ్లు అని ఆశపడి చాలామంది స్థానికంగా ఉండేవాళ్ల దగ్గర సేవింగ్స్ చేసుకోవడంలో ఇటువంటి మోసాలు జరుగుతున్నాయి. చాలామంది ఇబ్బందిపడుతున్నారు. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి : నష్టపోయిన వ్యక్తులకు సత్వర న్యాయం జరిగేటట్లు లిక్విడేట్ చేసే ప్రాసెస్‌ను వేగవంతం చేసే విధంగా ఏమైనా ప్రయత్నం జరుగుతున్నదా లేదా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప :అధ్యక్షా, చాలా కేసులలో ఆస్తుల అటాచ్‌మెంట్‌కు పర్మిషన్ పొందడం జరిగింది. కోర్టు కేసులలో వేలం వేయడానికి కూడా అనుమతి పొందాము. సిఐడి వాళ్లు

ఎస్.పి.కి కూడా  కొన్ని అందించారు. తప్పనిసరిగా వాటిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కొత్తగా మా ప్రభుత్వం రాగానే వీటిపై ఒక కమిటీ వేసి చర్య తీసుకోవడం జరుగుతుంది. గౌరవ సభ్యులు చెప్పిన విషయాలపై మరొకసారి సమీక్ష చేసి తగు చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

MR. CHAIRMAN:  Laws are effective, but implementation needs to be improved.  Have a separate Cell for this.  Entrust these cases to that Cell, so that they could provide relief immediately.

శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి ః అధ్యక్షా, ఇందుకు సంబంధించి ఇటీవల ఒక కంపెనీని అడిగితే నా దగ్గర ఆస్తులు ఈ అప్పులకు సరిపోయినంత ఉన్నాయి, అయితే ఈ కోర్టు ప్రాసెస్ లేకపోతే repay చేయగలుగుతాననే వాళ్లు చాలామంది  ఉన్నారు.

శ్రీ ఎమ్. సుధాకర బాబు (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, చిట్‌ఫండ్ కంపెనీలు ఎవరినైనా చేర్చుకునేటప్పుడు కొన్ని పత్రాలు ఇస్తారు. వాటిపై చిన్న చిన్న అక్షరాలు ఉంటాయి. వాటిల్లో ఏం రాస్తారో తెలియదు. వాటిని చదవకుండా సంతకం పెడతాము, తరువాత ఇరుక్కుపోతాము. నా వ్యక్తిగత విషయానికి వస్తే, రెండు లక్షల రూపాయలను శ్రీరామ్ చిట్‌ఫండ్స్‌లో వేసి తరువాత దానిని డిపాజిట్ చేస్తే మంచిదని చెబితే సంతకాలు పెట్టాను.  తరువాత నేను తీసుకుందామని వెళ్లి అడిగితే వాళ్లు సార్ ఈ సొమ్మును మేము షేర్స్‌లో పెట్టాము కాబట్టి 5 సంవత్సరాలవరకు ఇవ్వడానికి వీలు లేదు అన్నారు. నాకు తెలియకుండా ఎందుకు ఈక్విటీలలో పెట్టారని అడిగితే వాళ్లు సంతకం పెట్టారు కదా అని చెప్పారు.  ఆ షరతులను ఎవరూ చదవరు. ఈ విధంగా మోసాలు జరుగుతున్నాయి. ఈ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి అందరూ చదువుకునే విధంగా తెలుగులో దరఖాస్తు ఫారాలు ఉంటే బాగుంటుందని నా సూచన.

ఉ. 11.10

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా,  ప్రతిపక్షనాయకులు అడిగిన ప్రశ్న చాలా మంచి ప్రశ్న. ఎందుకంటే, చిట్‌ఫండ్ కంపెనీల వల్ల చాలా మంది మోసపోతున్నారు. చాలా కొత్త చిట్‌ఫండ్ కంపెనీలు రావడం, మోసంచేయడం అనేది ఒక ప్రాక్టీసుగా మారింది.  మన రాష్ట్రంలోనే కాక యూనివర్సల్ ప్రాక్టీసుగా  కూడా అది మారింది.  దీనిని అరికట్టవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. జాతీయ స్థాయిలో చిట్‌ఫండ్ కంపెనీల యాక్టు కూడా ఉంది.  మన వద్ద ఉన్న చట్టాలను కూడా  పునఃపరిశీలించి ఎక్కడెక్కడ కఠిన చర్యలను తీసుకోవాలో  తప్పకుండా ఆ చట్టంలో ఆ కఠిన చర్యలను పొందుపర్చి,  we will control  the malafide practices of the chit fund companies.

## మహిళా సంస్థలకు రుణాలు

ప్రశ్న నెం. 7441(18)
శ్రీమతి పి.శమంతకమణి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, గృహనిర్మాణం, పారిశుధ్యం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) మహిళా సంస్థలకు రుణాలను మంజూరు చేయడం లేదన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

గ్రామీణాభివృద్ధి, గృహనిర్మాణం, పారిశుధ్యం శాఖ మంత్రి (శ్రీమతి కిమిడి మృణాళిని):

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీమతి పమిడి శమంతకమణి: అధ్యక్షా, ఒకసారి గత ప్రభుత్వంలో మహిళా సంఘాలు రుణాలు తీసుకున్న విషయం కొత్తగా వచ్చిన మన మంత్రిగారికి తెలిసి ఉండకపోవచ్చు. అప్పట్లో మహిళను లక్షాధికారిగా చేస్తామనే విధంగా ఒక పథకం ద్వారా మహిళలకు, మహిళా సంస్థలకు రుణాలు ఇస్తామని చెప్పడం జరిగింది. లక్షాధికారి ఏమో కానీ వారు భిక్షాధికారులుగా మారారు. కొంతకాలంపాటు ఆ సంస్థలకు, ఆయా సంఘాలకు డబ్బు ఇవ్వనందువల్ల మైక్రో ఫైనాన్స్ సంస్థ, స్పందన వంటి సంస్థలు మధ్యలో రావడం జరిగింది. వారు ఇచ్చిన మొత్తంపై వడ్డీపై వడ్డీలు వేయడం వల్ల, మహిళలు డబ్బు కట్టలేకపోయిన సందర్భంలో వారి ఇంట్లోకి చొరబడి సామాను బయట వేసిన సందర్భాలు కూడా అనేకం ఉన్నాయి. అనేక పత్రికలు ఈ విషయాలను కూడా వెలుగులోకి తేవడం జరిగింది. అటువంటి సంస్థలపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో చెప్పవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని నేను కోరుతున్నాను.

శ్రీమతి అంగూరి లక్ష్మీ శివ కుమారి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, మహిళా సంఘాలంటే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు గారికి ఎంతో ప్రీతికరం. గత మూడు సంవత్సరాల నుంచి మహిళా సంఘాల సభ్యులు వారు తీసుకున్న రుణాలపై అసలు మరియు వడ్డీ కూడా కట్టలేకపోయారు. వారు ఆ బకాయిలను గత మూడు సంవత్సరాల నుంచి తిరిగి చెల్లించి ఉంటే కొత్త రుణాలను తీసుకునే అవకాశం ఉండి ఉండేది. రుణమాఫీ పథకం అనేది గౌరవ ముఖ్యమంత్రిగారు మహిళా సంఘాలకు కూడా అమలు చేస్తారని మహిళలంతా ఎంతో నమ్మకంతో ఉన్నారు. తప్పనిసరిగా మహిళా సంఘాలకు కూడా రుణమాఫీ పథకాన్ని అమలు చేయాలి. మైక్రో ఫైనాన్సింగ్, స్పందన, ఉండమ్మా బొట్టు పెడతా వంటి సంస్థలు కూడా సంఘాలను నష్టపరచడం జరిగింది. గతంలో మహిళా సంఘాల తరపున పోరాడి అటువంటి సంస్థలు రాకుండా మేము ఎదుర్కోవడం జరిగింది. రాష్ట్రంలో ఉన్న మహిళా సంఘాలకు కొత్త రుణాలు ఇచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలి. కొత్త రుణాలు తీసుకోవాలంటే, గ్రామ సంఘాల స్థాయిలో సి.ఏ.లు, సి.ఎఫ్.లు కూడా సమ్మెలో ఉన్నారు. ఎవరూ గ్రామ సంఘాలను పట్టించుకునే ఉద్దేశ్యంలో లేరు. గౌరవ ముఖ్యమంత్రిగారు దయచేసి మహిళా సంఘాల సమస్యలను పరిష్కరించడం కోసం ప్రాధాన్యతనిస్తారని నేను తమరి ద్వారా కోరుతున్నాను. గౌరవ మంత్రిగారు కూడా మహిళా సంఘాల సమస్యలపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ బి. చెంగల్ రాయుడు: అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ, మహిళా సంఘాలకు రుణాలను మంజూరు చేయడం లేదన్న విషయం ప్రభుత్వం దృష్టికి రాలేదని చెప్పారు. సి.ఏ.లు, సి.ఎఫ్.లు సమ్మెలో ఉన్న విషయం స్థానిక సభ్యురాలు సభ దృష్టికి తెచ్చారు. అప్పులు మేము కడతామని హామీ ఇచ్చినందువల్ల రూ. 5 లక్షల వరకూ మహిళా సంఘాలు

రుణాలు తీసుకున్నారు. ఆ సంఘాలు బ్యాంకుకు తిరిగి డబ్బు కట్టకపోవడంవల్ల ఆ మహిళా సంఘాల పేర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడం జరిగింది. అందువల్ల వారికి లోన్లు రావడం లేదు. ఈ మధ్యనే రూ. 1 లక్ష ఇస్తామని ప్రభుత్వం ఆదేశాలను జారీచేయడం జరిగింది. ఆ మొత్తం వడ్డీలకే సరిపోతుంది. మొత్తం అన్ని సంఘాలను తిరిగి పునరుద్ధరించే విధంగా ప్రభుత్వం ఏదైనా చర్యలు చేపడుతుందా? అటువంటి చర్యలను సభ దృష్టికి తీసుకురావలసిందిగా తమరిద్వారా గౌరవ మంత్రిగారిని నేను కోరుతున్నాను.

శ్రీమతి కిమిడి మృణాళిని: అధ్యక్షా, మహిళా సంస్థలకు రుణాలు మంజూరు చేయడం లేదన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా అనే ప్రశ్నకు నేను "లేదండీ" అని సమాధానం చెప్పాను. ఈ ఆర్థిక సంవత్సరం అంటే, ఏప్రిల్ మాసం నుంచి జూలై నెలాఖరు వరకూ 22,309 మహిళా సంఘాల గ్రూపులకు రూ. 693.58 కోట్లు రుణం మంజూరు చేయడం జరిగింది. జిల్లాల వారీగా ఆ సమాచారం ఈ క్రింది విధంగా ఉంది. అనంతపురం జిల్లాలో 944 గ్రూపులకు రూ. 30.60 కోట్లు, చిత్తూరు జిల్లాలో 4,328 గ్రూపులకు రూ. రూ. 161 కోట్లు, తూర్పుగోదావరి జిల్లాలో 1910 గ్రూపులకు రూ. 60.96 కోట్లు, గుంటూరు జిల్లాలో 1568 గ్రూపులకు రూ. 45.03 కోట్లు, కడప జిల్లాలో 824 గ్రూపులకు రూ. 27.09 కోట్లు, క్రిష్ణా జిల్లాలో 2,922 గ్రూపులకు రూ. 95.55 కోట్లు, కర్నూలు జిల్లాలో 1452 గ్రూపులకు రూ. 38.02 కోట్లు, నెల్లూరు జిల్లాలో 811 గ్రూపులకు రూ. 21.60 కోట్లు, ప్రకాశం జిల్లాలో 2081 గ్రూపులకు రూ. 61.89 కోట్లు, శ్రీకాకుళం జిల్లాలో 1352 గ్రూపులకు రూ. 33.29 కోట్లు, విశాఖపట్నం జిల్లాలో 953 గ్రూపులకు రూ. 28.38 కోట్లు, విజయనగరం జిల్లాలో 830 గ్రూపులకు రూ. 20.13 కోట్లు, పశ్చిమగోదావరి జిల్లాలో 1883 గ్రూపులకు రూ. 59.31 కోట్లు, ఈ విధంగా మొత్తం 13 జిల్లాల్లో 22,309 గ్రూపులకు రూ. 693.58 కోట్లు రుణాల రూపంలో ఈ ఆర్థిక సంవత్సరంలో గత నాలుగు నెలల్లో మంజూరు చేయడం జరిగిందనే విషయాన్ని తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను. మా వద్ద బ్యాంకులకు సంబంధించిన వివరాలు కూడా ఉన్నాయి. సభ్యులకు అవసరమయితే వాటిని కూడా మేము సమర్పిస్తాము. డ్వాక్రా సంఘాలనేవి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు 1994-95 వ సంవత్సరంలో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ప్రప్రథమంగా మన రాష్ట్రంలోనే ఏర్పాటు చేయడం జరిగింది. ఎందుకంటే, మహిళలు సాధికారిత సాధించాలి, ఆర్థికంగా మహిళలు నిలదొక్కుకుని పిల్లలకు పౌష్టికాహారం, మంచి విద్యను అందించుకోవాలనే విషయంలో ఆనాటి నుంచి డ్వాక్రా సంఘాలకు అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతోంది. సుమారు 69 లక్షల మంది మహిళలు ఆనాటి నుంచి డ్వాక్రా సంఘాల సభ్యులుగా ఉన్నారు. "Society for Elimination of Rural Poverty" అనే ప్రభుత్వ సంస్థ ద్వారా 6,57,278 గ్రూపులకు గానూ "capital infusion" అనే విధానంలో సుమారు రూ. 6 వేల కోట్లకు పైగా రుణమాఫీ చేయడం జరిగింది. దీని ద్వారా సుమారు 69 లక్షల మంది మహిళలు నేడు మన రాష్ట్రంలో లబ్ది పొందుతున్నారు.

గౌరవ సభ్యురాలు ఇంతకుముందు మాట్లాడుతూ, వడ్డీ మాఫీ కూడా చేస్తారా అని అడిగారు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఏ రోజైతే రుణమాఫీ పథకం గురించి చెప్పారో ఆనాటి నుంచి వడ్డీని కూడా మాఫీ చేయడం జరుగుతుందనే విషయాన్ని సభ్యులకు తమరిద్వారా నేను తెలియజేస్తున్నాను.

శ్రీమతి పమిడి శమంతకమణి : అధ్యక్షా, డ్వాక్రా గ్రూపుల మహిళల పిల్లలకు ఉపకార వేతనం ఇస్తున్నారు, అయితే దాన్ని గ్రామీణ ప్రాంతాల్లో ఇచ్చారు, కానీ పట్టణ ప్రాంతాల్లో ఇంకా ఇవ్వలేదు, ఆ విషయం మంత్రిగారి దృష్టి వచ్చి ఉంటే దాన్ని పరిశీలన చేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి కిమిడి మృణాళిని : ఇది రూరల్ డెవ్‌లప్‌మెంటుకు సంబంధించిన అంశం కాదు, పట్టణ ప్రాంతాలకు సంబంధించి మెప్మా అనే పథకం ద్వారా అందిస్తారు. దానికి సంబంధించిన వివరాలకై వేరొక ప్రశ్న రూపంలో వేస్తే సంబంధిత మంత్రివర్యులు సమాధానం చెపుతారు.

## పోలవరం ప్రాజెక్టు

ప్రశ్న నెం. 7306 (19)
శ్రీ ఆదిరెడ్డి అప్పారావు., ఎం.ఎల్.సి. (శాసనసభ నియోజకవర్గం)

గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) పోలవరం ప్రాజెక్టు ప్రస్తుతం ఏ దశలో ఉన్నది? ఎప్పటిలోగా దానిని పూర్తి చేయబడుతుంది?
ఆ) ముంపుకు గురైన గ్రామాలలో ప్రభుత్వం పునరావాస స్థితి కోసం తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన నీటిపారుదల, ఆయకట్టు శాఖ మంత్రి (శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు):

అ) పోలవరం ప్రాజెక్టు పనులు పురోగతిలో ఉన్నాయి, 2014, జూలై చివరి నాటికి రూ.5222.33 కోట్ల వ్యయాన్ని ఖర్చు చేయడమయింది. 2018, జూన్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలని కార్యక్రమాన్ని రూపొందించడమయింది.
ఆ) ముంపుకు గురయిన 222 రెవెన్యూ గ్రామాలకు గాను ఇప్పటివరకు 6 గ్రామాలలో పునరావాస కార్యక్రమాన్ని పూర్తిచేయడమయింది. ఆర్&ఆర్ ఆమోదిత ప్రణాళిక ప్రకారం పునరావాసం, పునఃస్థాపన ప్రక్రియ కొనసాగుతున్నది.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టు పనులు పురోగతిలో ఉన్నాయని, 2014, జూలై చివరి నాటికి రూ.5222.33 కోట్ల వ్యయాన్ని ఖర్చు చేయడమయిందని, 2018, జూన్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలని కార్యక్రమాన్ని రూపొందించడమయిందని మంత్రివర్యులు తెలియజేసినందుకు సంతోషం. అయితే కొన్ని విషయాలను మీ ద్వారా మంత్రివర్యుల నుంచి తెలుకోదలచుకున్నాను. ఒకటి, పోలవరం ప్రాజెక్టు మొత్తం వ్యయం ఎంత? మొత్తం ప్రాజెక్టు అంటే, అందులో ఇరిగేషన్ ప్రాజెక్టుతో పాటు 960 మెగావాట్ల పవర్ ప్లాంటు కూడా కలిపి ఉందా? లేదా మొత్తం ప్రాజెక్టులో ఇరిగేషన్ ప్రాజెక్టు వేరు, 960 మెగావాట్ల పవర్ ప్లాంటు వేరు అని ఉందా అన్న అంశాన్ని మీ ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను. అలాగే కేంద్ర ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టుకే నిధులు ఇస్తుందా? లేకపోతే పవర్ ప్రాజెక్టు కూడా కలిసి

నిధులిస్తుందా? అన్న సందేహం కలుగుతుంది. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5222.33 కోట్ల వ్యయాన్ని ఖర్చు చేయడమయిందని చెపుతున్నారు, మరి ఆ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి రీయింబర్స్ చేస్తుందా, లేదా? అలాగే పోలవరం ప్రాజెక్టు గురించి ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని ఆర్టికల్ 90 ప్రకారం దీన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించడం జరిగింది. కాబట్టి దీన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి దానికి సంబంధించిన నిర్మాణ బాధ్యతలన్నీ కేంద్ర ప్రభుత్వమే తీసుకుంటుందని చెపుతున్నారు, కాబట్టి ఈ పోలవరం ప్రాజెక్టు కొరకు 2014-15 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం ఎంత మొత్తాన్ని ప్రకటించింది? ఎందుకంటే, కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టు విషయంలో చాలా స్పష్టంగా ఉన్నారు. ఈ ప్రాజెక్టును మేమే చేస్తామని ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014లోని ఆర్టికల్ 90లో ఈ క్రింది విధంగా పేర్కొనడం జరిగింది ః

> "The Polavaram Irrigation Project is hereby declared to be National Project. It is hereby declared that it is expedient in the public interest that the Union should take under its control the regulation and development of the Polavaram Irrigation Project for the purpose of irrigation. The consent of Polavaram Irrigation Project shall be deemed to have been given by the successor State of Telangana. The Central Government shall execute the Project and obtain all requisite clearances, including Environment, Forest and Rehabilitation & Resettlement norms." అలాగే ప్రధానమంత్రి గారు కూడా ఈ ప్రాజెక్టుపై ఒక ప్రకటన చేస్తూ "I would like to re-assure Hon'ble Members that if any further amendments are needed to facilitate smooth and full rehabilitation and resettlement for the Polavaram Project, they will be given effect to at the earliest. Our Government will execute the Polavaram Project. Let there by no doubt about it." అని చెప్పడం జరిగింది. కాబట్టి...

(ఆ దశలో అధికార పక్షం సభ్యులు కొందరు జోక్యం చేసుకొని ప్రశ్న అడగాలని సూచించగా, ముందు దానికి సంబంధించి మాట్లాడనివ్వండి, తరువాత ప్రశ్న అడుగుతానని నన్ను మాట్లానివ్వకుండా మీరెందుకు జోక్యం చేసుకుంటున్నారని సమాధానం ఇచ్చారు.)

MR. CHAIRMAN: (Addressing Sri Apparao) They are only guiding you to put the supplementary. It is a question hour.

SRI ADIREDDY APPARAO: Thank you Sir. కేంద్ర ప్రభుత్వం 2018 నాటికి పూర్తి చేస్తామని చెప్పారు, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి చాలా అనుకూలంగా ఉంది, కాబట్టి 2018 నాటికి ఖచ్చితంగా ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తారా, చేయరా? నా సందేహమేమంటే, కేంద్ర ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టుకు మాత్రమే నిధులుస్తుందా, దాంతో పాటు 960 మెగావాట్ల పవర్ ప్లాంటు కూడా నిధులిస్తుందా? అనేది, దానికి మంత్రివర్యులు తెలియజేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

MR. CHAIRMAN: There are three points to be answered in this question i.e., what is the total cost of the project. Out of that, what are the amounts earmarked for Power Project and Irrigation purposes, whether the total cost will be reimbursed by the Central Government or not? The Central Government assured that they themselves would obtain all the clearances for the project, what is its status.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు ః అధ్యక్షా సభ్యులు ప్రశ్నలోనే సమాధానం కూడా చెప్పారు. పోలవరం ప్రాజెక్టు గురించి ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని ఆర్టికల్ 90

ప్రకారం పోలవరం ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టుగా ఉంటుందని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. అందులో పోలవరం ప్రాజెక్టును ఇందుమూలంగా జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించడం జరిగుతుంది, ప్రజా ప్రయోజనా దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం సత్వరం దాన్ని ఆధీనంలోకి తీసుకొని పోలవరం నీటిపారుదల ప్రాజెక్టుని అభివృద్ధి చేస్తుందని ప్రకటిస్తుంది. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి కొత్తగా ఏర్పడే తెలంగాణా రాష్ట్రం తన సమ్మతిని తెలిపినట్లుగా భావించడమైనది. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్మించమే కాకుండా అటవీ, పర్యావరణ అనుమతులతో సహ అందుకు అవసరమైన అన్ని అనుమతులను పొంది, పునరావాసం, పునర్నిర్మాణ పరిష్కార పద్ధతులను పాటిస్తుంది అని చట్టంలో స్పష్టంగా చెప్పారు. అందుకు అనుగుణంగానే 2010 -11 సంవత్సరంలో ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం రూ.16010 కోట్ల వ్యయాన్ని ప్రాజెక్టు నిర్మాణ వ్యయంగా నిర్ణయించారు. అందులో రూ.5222.33 కోట్లు ఖర్చు చేయడమైనది, దాన్ని రీయింబర్స్ చేయమని రాష్ట్ర ముఖ్యమంత్రిగారు కేంద్ర నీటి వనరుల శాఖ మంత్రి ఉమాభారతి గారితో చర్చించాం. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరంలో కూడా పెద్ద ఎత్తున నిధులు కేటాయించడానికి పోలవరం ప్రాజెక్టు అథారిటీగా దానికి సంబంధించిన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఖచ్చితంగా 2018, జూన్ నాటికి ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ప్రాజెక్టును పూర్తి చేయాడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి, వారి సహకారంతో ఎప్పటికప్పుడు ముందుకెళతాం. అలాగే పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గురించి ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణంతో పాటు 960 మెగావాట్ల పవర్ ప్లాంటు నిర్మాణానికి కూడా నిధులిస్తుంది.

ఉ.11.30

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, 222 ముంపు గ్రామాలకుగాను ఆరు గ్రామాలకు పునరావాస ఏర్పాట్లు చేశామనీ, మిగతావి కూడా చేస్తున్నామని చెప్పారు. అయితే అక్కడ ముంపు గ్రామాలతోపాటుగా పాపికొండలు అని పిలవబడే సుందరమైన ప్రదేశానికి వస్తున్న పర్యాటకులను లాంచీల ద్వారా తీసుకెళ్ళడానికి వర్కర్లు, భోజన సదుపాయాలు కల్పించే వ్యక్తులు, గైడ్లు పనిచేస్తున్నారు. వాళ్ళకి ఉపాధి కల్పించడం కోసం కూడా ఆలోచన చేయాలని కోరుకుంటున్నాము.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు : గౌరవ సభ్యులు చెప్పినట్లుగా వాళ్ళకి ఉపాధి కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా కృషి చేస్తుంది. అలాగే ముంపు గ్రామాల ప్రజల పునరావాసానికి సంబంధించి పూర్తిస్థాయిలో చట్టంలో పేర్కొన్న విధంగా తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ పాలడుగు వెంకట్రావు (శాసనసభ నియోజకవర్గం): గత పది సంవత్సరాలుగా దీనిని ఒక ఆదర్శవంతమైన ప్రాజెక్టుగా అనుకుంటున్నాము. అయితే గిరిజనుల విషయంలో సమస్య ఉంది. ఆ సమస్యను అధిగమించడానికి ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూర్చుని మాట్లాడుకుని సమస్యను పరిష్కరించుకోవచ్చు. అక్కడి గిరిజనులకు పునరావాసం, ఆరోగ్యం, విద్య, రహదారులు, కమ్యూనికేషన్స్ తదితర సదుపాయాలపై ప్రణాళికాబద్ధంగా ఆలోచించి నిర్ణయం తీసుకుంటే వాళ్ళకు అసంతృప్తి లేకుండా ఉంటుంది. వాళ్ళని సంతృప్తిపరచవలసిన బాధ్యత కూడా మనమీద ఉంది. వారికొరకు ప్రత్యేకమైన ప్లాన్ ఆఫ్ యాక్షన్ తీసుకుని చేయాల్సిన అవసరముంది. ప్రభుత్వం ఆ విధంగా ఏమైనా చేస్తుంటే తెలియజేయగలరు.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టు అనేది ఆంధ్రప్రదేశ్‌కు ఒక బహుళార్థసాధక ప్రాజెక్టు. అది లైఫ్‌లైన్ వంటిది. విద్యుత్ ఉత్పత్తికి, నీటిపారుదలకు, త్రాగునీటి అవసరాలకు ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుంది. అయితే ప్రస్తుతం రెండవ పంటకు నీరు అందని పరిస్థితిలో ఆ రైతాంగం పడుతున్న ఈతిబాధలు మనందరికీ తెలిసినదే. ఇటువంటి పరిస్థితిలో రాష్ట్ర విభజన జరిగింది. రాష్ట్ర విభజన జరిగినప్పుడు కూడా అనేక రకమైన సమస్యలు మన ప్రక్క రాష్ట్రం నుండి కూడా మనం ఎదుర్కోవడం జరిగింది. చివరికి కేంద్రం ఇచ్చినటువంటి ఒక స్పష్టమైన వైఖరివల్ల ఈరోజు మనం సజావుగా ముందుకు వెళుతున్నాము. 222 గ్రామాలలో ఆరు గ్రామాలకే పునరావాసం ఇచ్చినట్లుగా మంత్రిగారు తెలియజేశారు. యావత్ భారతదేశంలోనే మనం నిర్మించుకుంటున్న ఈ ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుకు సంబంధించి అక్కడున్న గిరిజనులు ఏ విధమైన బాధలకు గురికాకుండా సంతృప్తికరంగా ఉండే విధంగాను, ఎటువంటి ఇబ్బందులు లేని విధంగా, వారు కూడా సంతోషకరమైన జీవనం గడిపే విధంగా చూడాల్సిన బాధ్యత కూడా మనమీద ఉంది. దానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధుల విషయంలోకానీ, పునరావసం కల్పించడంలోకానీ దేశంలో ఎక్కడా లేని విధంగా ఆర్.ఆర్ ప్యాకేజీ వారికి ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వానికి ఒకసారి గుర్తు చేస్తున్నాను. ఇప్పటికే ఈ ప్రాజెక్టు కొరకు రు.5222 కోట్లు ఖర్చుపెట్టడం జరిగింది. కేంద్రం కూడా దీనికి జాతీయ ప్రతిపత్తిని కల్పించడం, అలా కల్పించినందున 90 శాతం నిధులు కూడా కేంద్రం నుండి వస్తాయి. ఎంత త్వరితగతిన దీనిని పూర్తిచేస్తే మన ప్రాంతమంతా అంత సౌభాగ్యవంతంగా ఉంటుంది. మనమే కాదు మన ప్రక్కనున్నటువంటి రాష్ట్రాలకు కూడా ఉపయోగపడేటటువంటి అవకాశం ఉంది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వానికి మీద్వారా నేను కోరేదేమిటంటే కేంద్రంతో ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ అక్కడ్నించి రావలసినటువంటి నిధులు కానీ, వారు తీసుకునేటటువంటి చర్యల మీద మీరెప్పుడూ కూడా అప్రమత్తంగా ఉండాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి : ఈ పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడానికి, అలాగే ఈ ప్రాజెక్టులో ఉన్న సమస్యలన్నింటినీ కూడా తొలగించడం కోసం బి.జె.పి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక ఆర్డినెన్స్ తీసుకొచ్చి ఏడు మండలాలను మన రాష్ట్రంలో కలపడం జరిగింది. ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి, ఇక్కడున్నటువంటి సమస్యలన్నింటినీ తొలగించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు తీసుకున్నటువంటి చర్యలకు మనస్ఫూర్తిగా రాష్ట్ర ప్రజలందరూ కూడా అభినందిస్తున్నారు. ఎందుకంటే ఒక సంక్లిష్టమైన పరిస్థితులలో నుంచి ఆ ఆర్డినెన్స్ రావడం వల్ల ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి అవకాశముంటుంది కాబట్టి ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యంగా చంద్రబాబునాయుడుగారిని అభినందిస్తున్నాను.

శ్రీ ఎం.సుధాకర్‌బాబు : వండి పెట్టాము పంచండి.

శ్రీ బి.చెంగల్‌రాయుడు : ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఎన్ని అనుమతులు కావాలి. ఇప్పటివరకూ ఎన్ని అనుమతులు వచ్చాయి? ఇంకా ఎన్ని రావాలి? సూటిగా ప్రశ్నిస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం ఇటీవల పకడ్బందీగా ఆర్.ఆర్ యాక్ట్‌ను తీసుకువచ్చింది. ఆ యాక్ట్ దీనికేమైనా ఇబ్బంది పెడుతుందా? అ రెండింటినీ దృష్టిలో పెట్టుకోవాలి. అలాగే గౌరవ సభ్యులు వెంకట్రావుగారు చెప్పినట్లు అక్కడ గిరిజనులు చాలా ఇబ్బంది పడుతున్నారు. వాళ్ళ జీవన

విధానంలో అడవిలో ఉన్నా, జ్వరాలు వచ్చినా మేము అడవిలోనే ఉంటాము అనేటటువంటి ధోరణిలో ఉన్నారు. వాళ్ళకి ఇక్కడున్నటువంటివాళ్ళు మద్దతు పలుకుతున్నారు. వాళ్ళకి ఒక బ్లూ ప్రింట్ ఇచ్చి, అవసరమైతే వీడియో తీసి ఒక సినిమాలాగా తీసి వాళ్ళందరూ కూడా We have to win the hearts of those tribals. లేకపోతే వాళ్ళయొక్క శాపాలు మనకి కొట్టకుండా చూడాల్సిన బాధ్యత మనమీద ఉంది. వాళ్ళు అమాయకులైన గిరిజనులు. వాళ్ళకి ఆర్.ఆర్ ప్యాకేజీ మొదలుపెట్టిన తరువాతనే ఈ పనులు చేపట్టాలని సభా ముఖంగా మంత్రిగారిని నేను కోరుతున్నాను.

ఉ. 11.40

శ్రీ పీరుకట్ల విశ్వప్రసాదరావు (స్థానికసంస్థలు, శ్రీకాకుళం): అధ్యక్షా, తమ ద్వారా గౌరవ మంత్రి గారిని అడిగేదేమంటే, ఈ పోలవరం ప్రాజెక్టు క్రింద ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలున్నాయి. ఈ జిల్లాలకు కూడా అప్పటి డిజైన్లో సాగునీరు, త్రాగునీరుకి అవకాశముందని అన్నారు. అయితే, ప్రస్తుతం అందుకు అవకాశముందా, లేదా అన్న విషయంపై మంత్రి గారు సమాధానం చెప్పాలని తమ ద్వారా కోరుతున్నాను.

డా. బచ్చల పుల్లయ్య: అధ్యక్షా, ఈ మధ్య ఐదారు రోజుల క్రితం మాకు పోలవరం ప్రాజెక్టు దగ్గరకు వెళ్లొచ్చే అవకాశం కలిగింది. అక్కడ నుండి తిరిగి వచ్చేటప్పుడు, అక్కడ పురుషోత్తంపురం అని ఒక గ్రామం ఉంది. పురుషోత్తంపురం నుండి రాజమండ్రికి మేం వెహికల్లో వస్తున్నాం. యధేచ్ఛగా అక్కడ ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. దీని మీద ఒక పాలసీ డెసిషన్ ఏమన్నా తీసుకున్నారా? లేదా, ఇసుక తవ్వకాలను ఈ స్మగ్లర్లకు ఏమన్నా వదిలిపెట్టారా? దానివల్ల అక్కడున్న సర్వం నాశనమయ్యేటటువంటి పరిస్థితి కళ్లకు కట్టినట్లు కనపడుతోంది. కాబట్టి, దాని మీద ఏమైనా చర్యలు తీసుకుంటారా అని మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య: అధ్యక్షా, మన ఇరిగేషన్ శాఖామాత్యులు దేవినేని ఉమా మహేశ్వర రావు గారు చాలా అదృష్టవంతులు. ఏ ఇరిగేషన్ మినిస్టర్ అయినా అతని టెన్యూర్లో ఒక ప్రాజెక్టు పూర్తవుతోందంటే అతను చాలా అదృష్టవంతుడు. అదేవిధంగా ఈ ప్రాజెక్టు కూడా పూర్తి అవుతుందనే విశ్వాసం మాకుంది. ఎందుకంటే, కేంద్ర ప్రభుత్వం వారు పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా డిక్లేర్ చేసి, వాళ్లే ఫండ్స్ ఇస్తారు, క్లియరెన్స్లు ఇస్తారు. ఇంటర్ స్టేట్ డిస్ప్యూట్స్ ఉండే ప్రాజెక్టులివి. అవన్నీ వాళ్లే చేస్తున్నారు. ప్రాజెక్టు ఎగ్జిక్యూషన్ కూడా వాళ్లే భుజాన వేసుకున్నారు కాబట్టి, ఇది పూర్తవుతుంది. కేంద్రంలో బిజెపి వాళ్లు గానీ, మన వాళ్లు గానీ లింకేజ్ ఆఫ్ రివర్స్ కాన్సెప్ట్తో ఉన్నారు. ఆ ప్రక్రియలో ఈ ప్రాజెక్టు First of its kind. ఒక బేసిన్ నుండి, మరొక బేసిన్కు వాటర్ ట్రాన్స్ఫర్ అయ్యే ప్రాజెక్టు ఇది. గోదావరి బేసిన్ నుండి కృష్ణా బేసిన్కు లింక్ చేస్తున్నాము. దీన్లో బచావత్ అవార్డ్ ప్రకారం 8 టిఎంసిల నీరు ట్రాన్స్ఫర్ అవుతుంది. I am subject to correction. ఎగువ రాష్ట్రానికి 35 టిఎంసిలు పోతే, 45 టిఎంసిలు మనం ఆంధ్రా ప్రాంతానికి ఉపయోగించుకోవచ్చు. నా రిక్వెస్ట్ ఏమంటే, రాయలసీమకు, అలాగే ప్రకాశం జిల్లాలోని మెట్ట ప్రాంతాలకు వాటర్ అలొకేషన్ చేయండి. కేటాయింపులు చేయని ప్రాజెక్టులు కొన్ని ఉన్నాయి. హంద్రీనీవా, గాలేరు–నగరి సుజల స్రవంతి మొదలైనవి.. ఈ 45 టిఎంసీల్లో వాటికి కేటాయింపులు చేసేటటువంటి పరిశీలన ఏమన్నా చేస్తారా? ఎందుకంటే చాలా మెట్ట ప్రాంతాలుండే

భూములు అక్కడున్నాయి. మా దగ్గర ఇప్పటికే 800 అడుగుల లోతులో చుక్క నీరు కూడా పడక బోర్లు డ్రై అయిపోయాయి. డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లం ఉంది. కాబట్టి, ఆ ప్రాజెక్టులకు ఈ నీరు ఉపయోగపడే విధంగా కమిట్‌మెంట్‌ని మంత్రిగారు ఇస్తారా అనేది నేను అడుగుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు: అధ్యక్షా, నా ప్రశ్నకు సమాధానాలన్నీ సభ్యులే చెప్పారు. ఎందుకంటే, జూన్ 2 అపాయింటెడ్ డే. నాటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కేంద్రంతో సంప్రదింపులు జరిపి, అపాయింటెడ్ డే దాటితే చాలా ఇబ్బంది వస్తుందని భావించారు. భారత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన మొట్టమొదటి ఆర్డినెన్స్‌ని భారత రాష్ట్రపతి గారికి పంపించి, పార్లమెంటుకు రప్పించి, ఇవాళ ఈ బిల్లుపైన మాట్లాడే అదృష్టం మనకు దక్కిందంటే కేంద్రంలో మోడీ గారి నాయకత్వంలో ప్రభుత్వం రావడం, ఇక్కడ చంద్రబాబు నాయుడి గారి ప్రభుత్వం రావడం వల్లనే. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన వెంటనే, ప్రమాణ స్వీకారం చేయక మునుపే...

శ్రీ సి. రామచంద్రయ్య: లేనిది అలొకేట్ చేసుకోకండి. ఏపీ రీఆర్గనైజేషన్ చట్టంలోనే కేటాయింపులు పెట్టారు. చట్టపూర్వకంగా దాన్ని గుర్తించారు. మీరు అన్నం తిన్న తర్వాత డెజర్ట్ ఇస్తే ఎలా ఉంటుందో, మీరు చెప్పేది అలా ఉంది. ఏమిటండీ! పునర్విభజన చట్ట ప్రకారం కేంద్రం చేసిన దాన్ని, మీరేదో సాధించినట్లు చెప్పుకుంటే ఎలా?

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి: మా గొప్పతనాన్ని మీరు అప్రిషియేట్ చెయ్యాలి.

శ్రీ సి. రామచంద్రయ్య : మీకు ఆంధ్రప్రదేశ్‌ని ఏ విధంగా డెవలప్ చెయ్యాలనే బ్లూప్రింట్‌ని మేమిచ్చి, చట్టాన్ని పాస్ చేయించాము. అయినా మీరు హర్షించడం లేదు.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి: ఆ చట్టంలో ఏమన్నా మునుగుతున్న ఏడు మండలాల గురించి ఉందాండీ? ఒక్కసారి ఆలోచన చేయండి.

(అంతరాయం)

శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు: అధ్యక్షా, ఆ ముంపు గ్రామాలు, మండలాల విషయంలో వాస్తవంగా ఏం జరిగిందన్నది ప్రజలకు తెలుసు. మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. మీ ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నాను. ఆ ముంపు గ్రామాలు, మండలాలు ఆంధ్రలో కలవడం వల్ల ఇవాళ పోలవరం ప్రాజెక్టుకు ఒక రూపు ఏర్పడి నాలుగు సంవత్సరాల్లో పూర్తి కావాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నాము. పెద్దలు వెంకట్రావు గారు, ఇతర సభ్యులు చెప్పిన విధంగా ఎవరైతే గిరిజనులు, గిరిజనేతరులు ఈ ముంపు మండలాల్లో ఉన్నారో, వారి హక్కులన్నింటినీ కాపాడుతూ, వాళ్లకు సంబంధించిన పునరావాసం, ల్యాండ్ అక్విజిషన్, ఇళ్ల పట్టాలు గానీ, ఇళ్ల నిర్మాణం గానీ అన్ని సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించడం జరుగుతుంది.

అదేవిధంగా బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు సంబంధించి సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ పెండింగులో ఉంది. 4 రాష్ట్రాలకు సంబంధించి, కెడబ్ల్యూటిలో వచ్చిన తీర్పుకి స్పందించి ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పక్షాల నాయకులు ప్రధానమంత్రి గారిని కలిసిన తరువాత, సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ వేయడం జరిగింది. అదింకా విచారణ దశలోనే ఉంది.

అదేవిధంగా పునర్విభజన చ ట్టంలో చెప్పిన విధంగా బేసిన్ స్టేట్స్ అన్నారు కాబట్టి, ఈ నాలుగు రాష్ట్రాలు కూడా బేసిన్ స్టేట్స్ క్రిందకే వస్తాయి కాబట్టి, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందుకు మొన్న నాలుగు రాష్ట్రాల ప్రతినిధులను వారం క్రితమే ఢిల్లీకి పిలవడం జరిగింది. ట్రిబ్యునల్‌కు సంబంధించి అక్టోబర్, నవంబరు నెలల్లో విచారణ ఉంది. ట్రిబ్యునల్ పరిధిలో, కోర్టు పరిధిలో ఈ అంశాలు ఉన్నాయి. ఇవాళ ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క లక్ష్యం పులిచింతల ప్రాజెక్టుకు సంబంధించిన గేట్ల నిర్మాణం త్వరితంగా పూర్తి చేసి, సుమారు 11 టిఎంసీల నీటిని నిల్వ చేయబోతున్నాం. డ్యాం సేఫ్టీని దృష్టిలో ఉంచుకుని, రాబోయే సంవత్సరం 22 టింఎసీలు, ఆపై వచ్చే సంవత్సరం 45 టిఎంసిల నీటిని నిల్వ చేయడం ద్వారా పులిచింతల ప్రాజెక్టుని జాతికి అంకితం చేయడం జరుగుతుంది. పోలవరం ప్రాజెక్టు విషయంలో కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరిపి, నాలుగు సంవత్సరాల్లో ఆ ప్రాజెక్టుని పూర్తి చేస్తాం.

అలాగే, పెద్దలు రామచంద్రయ్య గారు చెప్పినట్లుగా, ఈ సంవత్సరం పూర్తి స్థాయిలో బడ్జెట్ కేటాయించి హంద్రీనీవా ప్రాజెక్టుని పూర్తి చేయడం జరుగుతుంది. అదే విధంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లోని తోటపల్లి ప్రాజెక్టు. 1962 లో బ్రిటీష్ వారు కట్టిన తోటపల్లి ప్రాజెక్టు ద్వారా గత 60 ఏళ్లుగా 64 వేల ఎకరాల ఆయకట్టు సాగవుతోంది. అదే, 2003 లో ప్రారంభమైన తోటపల్లి ప్రాజెక్టు ఇంతవరకు పూర్తి కాని పరిస్థితి ఉంది. దాన్ని కూడా ఈ సంవత్సరం బడ్జెట్లో పూర్తి స్థాయిలో నిధులు కేటాయించి పూర్తి చేస్తాం. ఆ విధంగా హంద్రీనీవా గానీ, గాలేరు-నగరి గానీ ఏదైతే అస్యూర్డ్ వాటర్ లేని ప్రాజెక్టులున్నాయో, వాటిలోని నీటికి సంబంధించి కూడా ట్రిబ్యునల్ ముందు రాష్ట్ర ప్రయోజనాల కోసం, రాయలసీమ వంటి కరువు పీడిత ప్రాంతాల్లో నీటి కేటాయింపుల కోసం, రాష్ట్ర ప్రభుత్వం బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపించి మన హక్కుల కోసం, రైతుల హక్కుల కోసం, అస్యూర్డ్ వాటర్ కోసం మా వంతు కర్తవ్యాన్ని, బాధ్యతలను మేము నిర్వర్తిస్తాం.

శ్రీ సి.రామచంద్రయ్య ః సార్, బచావత్ అవార్డులో ఉండే అన్ని ఇష్యూస్... They were not being referred to Brijesh Kumar Tribunal. I am subject to correction. ఈ 45 టిఎంసిలు గోదావరి బేసిన్ నుండి కృష్ణా బేసిన్‌కు మనకు వచ్చేటటువంటి వాటర్లో నాకు తెలిసి డిస్ప్యూట్ లేదు. They need not be arbitrated by Brijesh Kumar. It is already setteled matter. దాంట్లో నుండి వాటర్ అలొకేషన్ అడుగుతున్నాను. మంత్రి గారు ఆ విషయంలో కొద్దిగా క్లారిఫై చేయాలి.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావుః అధ్యక్షా, ఇది చాలా సున్నితమైన అంశం. దానికి సంబంధించి, కెడబ్ల్యూటీలో బ్రిటేష్ కుమార్ ట్రిబ్యునల్ దశాబ్ద కాలం ముందు అంటే 2000 సంవత్సరంలో ఏర్పాటయ్యింది. సరైన అడ్వకేట్లను పెట్టక, సరైన వాదనలు వినిపించక, మన రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతినే విధంగా, కరువు పీడిత ప్రాంతమైన రాయలసీమ హక్కులు కాపాడలేకపోవడం వల్ల మీరు చెబుతున్న గాలేరు-నగరి గానీ, హంద్రీనీవా ప్రాజెక్టుల కేటాయింపుల్లో ఇబ్బందులు వచ్చాయి. వాటిని సరిదిద్దడానికే ఇవాళ న్యాయవాదులందర్నీ పెట్టి బేసిన్ స్టేట్స్ అంటే అన్నదమ్ముల్లాంటి...

శ్రీ సి. రామచంద్రయ్యః మంత్రి గారూ.. You are evading my question. మీరు ఎవేడ్ చేస్తున్నారు. అది కాదు. మీరు క్లియర్‌గా చెప్పండి.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావుః మీ దగ్గరకే వస్తున్నాను... ఇది కేవలం ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాల పంచాయతీ కాదు. బేసిన్ స్టేట్స్ అంటే నాలుగు రాష్ట్రాలున్నాయని చెప్పి, వాటిని చర్చలో కూర్చోబెట్టాము. ఇవాళ వాళ్లు కూడా బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందుకు వచ్చారు. ఏదైతే బచావత్ ట్రిబ్యునల్‌లో మీరు చెప్పేవి ఉన్నప్పటికీ కూడా, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు, మన ప్రాంత ప్రయోజనాలు మనం కాపాడుకోవాల్సిన అవసరముంది. తప్పనిసరిగా మీరు చెప్పినవన్నీ కూడా పాజిటివ్ ధృక్పథంతో ఆలోచించి, కరువు పీడిత ప్రాంతమైన రాయలసీమ ప్రాంత రైతాంగ హక్కుల్ని కాపాడటానికి, కృష్ణా బేసిన్‌లోని రైతాంగ హక్కుల్ని కాపాడటానికి పూర్తి స్థాయిలో ముందుకు వెళతాము.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంటు క్వశ్చన్. వీలు కాదు, నేను చెప్పలేను అనంటే, నేను ఆయన్ని ఇబ్బంది పెట్టను. ఒకప్పుడు ఎన్టీ రామారావు గారు చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, బచావత్ ట్రిబ్యునల్ అవార్డ్ గురించి మాట్లాడుతూ "అంతవరకు ఎందుకు? మనం సర్ప్లస్ వాటర్‌ని ఇక్కడే పట్టుకుంటాం" అనంటే, ఆయన తన జేబులోని పెన్నుని ఇలా క్రింద పారేశారు. అప్పుడు నేను ఆయన పక్కనే ఉన్నాను. "ఇది నాదయ్యా, ఇది నాదైతే దీనికి నేను పంచాయతీ పెట్టడం దేనికి! " అని కిందపడ్డ పెన్నుని తీసి మళ్లీ జేబులో పెట్టుకున్నారు. కాబట్టి, బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం 45 టిఎంసిల నీళ్లు మనకొస్తున్నాయి. దాన్ని మళ్లా మీరు ఫ్రెష్ ట్రిబ్యునల్ ముందు ఆర్బిట్రేషన్‌కు పెట్టాల్సిన అవసరం లేదు. మీరు ఆ 45 టిఎంసిలు ఇచ్చేందుకు ఇప్పుడు ఇబ్బందిగా ఉందంటే ఓకె. నేను కాదనడం లేదు. అది క్లియర్‌గా మన ప్రాపర్టీ. బచావత్ ట్రిబ్యునల్‌లో ఏం చెప్పారంటే, Polavaram Project need not be completed. The moment Polavaram Project starts, we are entitled to get 45 TMC of water. కావాలంటే వెరిఫై చేయండి. పోలవరం కంప్లీట్ కావలసిన అవసరం లేదు. ప్రాజెక్టు మొదలుపెడితే చాలు. Andhra Pradesh is entitled to get 45 TMC of water.

ఉ.11.50

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు : బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ముందు, సుప్రీంకోర్టులో నాలుగు రాష్ట్రాలకు సంబంధించి వాదనలు జరుగుతున్నాయి. ఆల్మట్టి డ్యాం ఎత్తు 18 అడుగులు పెంచడానికి తీర్పు వాళ్లకు అనుకూలంగా వస్తే సరైన వాదనలు వినిపించక గత దశాబ్దకాలంగా మన హక్కులు మనం కోల్పోతే వాటికోసం మనం సుప్రీంకోర్టులో బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌ముందు మన వాదనలను వినిపిస్తున్నాము. బచావత్ ట్రిబ్యునల్‌లో మనకు ఇచ్చిన హక్కులను కాపాడుకుంటాము, నీటి కేటాయింపులను కాపాడుకుంటాము. రాయలసీమ ప్రాంతానికి సంబంధించి నీటి కేటాయింపుల విషయమై మనకు రావలసిన వాటాలను తెచ్చుకుంటూ మన వాదనలను సుప్రీంకోర్టు ముందుకు తీసుకువస్తామని మనవి చేస్తున్నాను.

## పరిశ్రమలపై కరెంటు కోత ప్రభావం

ప్రశ్న నెం. 7467 (20)
శ్రీ మెట్టు గోవిందరెడ్డి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలో విద్యుత్ కోతల కారణంగా పారిశ్రామిక రంగంపై ప్రతికూల ప్రభావాన్ని చూపిన విషయం వాస్తవమేనా?

ఆ) విద్యుత్ కోతల కారణంగా 2011, సెప్టెంబరు నుండి పారిశ్రామిక ఉత్పత్తి సామర్థ్యం తగ్గిన విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

గౌరవ ముఖ్యమంత్రిగారి తరపున గౌరవ ఆర్థికశాఖామంత్రి (శ్రీ యనమల రామకృష్ణుడు):

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) నూతన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్రంలో విద్యుత్ సరఫరాను మెరుగుపరచడానికి 2014, జూన్ నుండి ఈ క్రింది చర్యలను చేపట్టింది.

1. 08-06-2014 నాటికి 22 మిలియన్ యూనిట్లు ఉన్న రోజువారీ లోటును ఈ క్రింది చర్యలు చేపట్టడం ద్వారా 2014, అగస్టు నాటికి సగటున ఒక మిలియన్ యూనిట్ కంటే తక్కువగా క్రిందికి తీసుకురావడమయింది.
   అ) జజ్జార్ ఎన్‌టిపిసి నుండి అదనంగా 200 మెగావాట్ల కేటాయింపు.
   ఆ) జులై నుండి అంతర్గత, అంతర్ రాష్ట్ర ఉత్పాదనల నుండి ఎ.పి.డిస్కంల ద్వారా అదనంగా 450 మెగావాట్ల సేకరణ
   ఇ) పవర్ ఎక్చేంజ్‌ల ద్వారా విద్యుత్ సేకరణ
2. 500 మెగావాట్ల సౌరవిద్యుత్తు సేకరణ కోసం ఎ.పి.డిస్కంలు కోరాయి.
3. రాబోయే సంవత్సరం 2015, జూన్ నుండి 2016, మే వరకు 2000 మెగావాట్ల విద్యుత్తు సేకరణ కోసం ఎ.పిడిస్కంలు కోరాయి.
4. కేంద్రప్రభుత్వం మార్గదర్శకాలను పాటిస్తూ దీర్ఘకాలం ప్రాతిపదికపై 2000కు అదనంగా 20 శాతం మెగావాట్ల విద్యుత్తు సేకరణ కోసం ఎ.పి. డిస్కంలు కోరాయి.

శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, గత మూడున్నర సంవత్సరాలనుండి శాసనపరిషత్తు సభ్యునిగా ఉన్న నాకు ఒక చిన్నమాట చెప్పాలని అనిపిస్తున్నది. దయచేసి అనుమతివ్వండి సార్. ఎప్పుడూ ఈ సభలో ఒకరో, ఇద్దరో మంత్రులు ఉండేవారు. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ఎంతో ఆందోళనచెందేవాళ్లం. ఈ క్రొత్త ప్రభుత్వంలో గడచిన రెండు రోజులనుండి నేను గమనిస్తున్నదేమంటే, దాదాపు సగంపైగా క్యాబినెట్ మంత్రులు ఇక్కడ కూర్చుంటున్నారు. ఈ సభకు వన్నెతెచ్చే విధంగా మంత్రులు వస్తున్నారు. రాబోయే కాలంలో కూడా మంత్రుల హాజరుశాతం ఇదేరకంగా ఉంటుందని ఆశిస్తున్నాము. ఇది శుభపరిణామం. వారందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

శ్రీ కంతేటి సత్యనారాయణరాజు (నామినేటెడ్): అధ్యక్షా, ఒకప్పుడు 15మంది ఎమ్ఎల్‌సిలు మంత్రులుగా ఉండేవారు. ఇప్పుడు ఒకళ్లిద్దరు ఎమ్ఎల్‌సిలే మంత్రులుగా ఉన్నారు. త్వరలో పూర్వపు సంఖ్య తీసుకువస్తే బాగుంటుందని నేను భావిస్తున్నాను.

శ్రీ మెట్టు గోవిందరెడ్డి : అధ్యక్షా, విద్యుత్తు కోతల కారణంగా చాలా పరిశ్రమలు నష్టాలలో నడుస్తున్నాయి. హిందూపూర్‌లో చాలా పరిశ్రమలు ఉన్నాయి. విద్యుత్తు కోతలవల్ల చాలా పరిశ్రమలు మూసివేయబడ్డాయి. చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం వచ్చిన తరువాత విద్యుత్తు కోత ఉండదు అని అనేకమంది పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు. సోలార్ ప్రాజెక్టు గురించి చెప్పారు గానీ, దానిపై స్పష్టత ఇవ్వడం లేదు. కరెంటు కోత వచ్చిందంటే మొదటగా మా జిల్లాకే వస్తుంది. కాబట్టి అక్కడ సోలార్ ప్రాజెక్టు పెట్టినట్లయితే చాలామంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు రావడానికి అవకాశం ఉంటుంది. దానిపై స్పష్టంగా ఒక పాలసీని ఏర్పాటు చేసి అనంతపురం జిల్లాను అభివృద్ధి చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఈ రోజు సభలో చాలామంది మంత్రులు విద్యుత్తు, పోలవరం, చిట్‌ఫండ్స్ వంటి విషయాలు చాలా చెప్పారు. శాసనమండలి సభ్యులుగా, ప్రజా ప్రతినిధులుగా అందరూ ఆయా జిల్లాలలో ఏ కార్యక్రమాలను సమీక్ష చేశారో సభలో తెలియచేస్తే బాగుంటుంది. Before coming to the House, you can question the Government. You can also bring to the notice of the District Officers and the Police Officers. జిల్లాలలో సమీక్షా సమావేశాలు ఉంటాయి, వాటిల్లో తీసుకున్న చర్యలు చేపట్టిన అంశాలు సభ్యులకు తెలియచేస్తే అందరికీ అవగతమవుతుంది. The Government is more enthusiastic to sort out the issue. అదేమీ లేకుండా ట్రయల్‌కోర్టు, అప్పిలేట్‌కోర్టు, సుప్రీంకోర్టు ఇక్కడే అంటే ఎలా? ముందు మీ మీ జిల్లాలలో కొంత ఎఫర్ట్స్ పెట్టండి. జిల్లాలలో స్థాయి సమావేశాలు ఉంటాయి. అక్కడ కూలంకషంగా అన్ని అంశాలపై చర్చించి ఆ తరువాత సభలో సభ్యులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెబితే అర్థవంతంగా ఉంటుంది. జిల్లాలలో అధికారులుంటారు కాబట్టి అక్కడ పలు అంశాలను సార్టవుట్ చేయవచ్చు. ఇక్కడ మనం కేవలం వినడమే అవుతుంది. We will be able to help in solving the problems of the people. It is only an accountability of the people, through this House. ఈ రోజు చాలావరకు సమస్యలపై చర్చించుకున్నాము. ఫీజు రీయింబర్సుమెంటు, టీచర్ల సర్వీసెస్, అసంఘటిత కార్మికుల సంక్షేమం, చేనేత సంఘాలు, చిట్‌ఫండ్స్, పోలవరం ప్రాజెక్టు, మహిళా సంస్థలకు రుణాలు, విద్యుత్తు కోతలపైన పలు అంశాలు చర్చించుకున్నాము. ఇది కేవలం క్వశ్చన్ అవర్ మాత్రమే కాదు, రెండు గంటలపాటు ఏకధాటిగా, నిర్భయంగా సమస్యలపై చర్చించుకున్నాము. సభ్యులందరూ సంఘీభావంతో సహకరించారు. ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకుని మాట్లాడడం జరిగింది. They wanted to share the information with the Government. They wanted to feed the Government. ప్రభుత్వం కూడా సమస్యలను నోట్ చేసుకుని పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది. మన రాష్ట్రం ఇంకా నిర్మాణదశలో ఉన్నది. కాబట్టి గౌరవ సభ్యులు, మంత్రులందరూ సహకరించి ఇదేవిధంగా హుందాగా ఉండి రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లవలసిన అవసరం ఉన్నది. But, that is a serious point. రికార్డ్ ప్రకారం వెడదాము. ఎక్కడ కూర్చున్నామనేదానికంటే ఏం మాట్లాడుతున్నామనేది చాలా ముఖ్యమైనది. ఆ విధంగా చర్చించుకుందాము.

**PAPER PLACED ON THE TABLE**

A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 18th August, 2014.

అజెండా కంప్లీట్ చేసుకున్నాము. రేపు ఉదయం బడ్జెట్ ప్రెజెంటేషన్ ఉంటుంది ఎన్నిగంటలకు అనేది ఆర్థికశాఖామంత్రిగారు చెప్పవలసి ఉన్నది.

SRI YANAMALA RAMAKRISHNUDU: Sir, we have already sent a note. We will present the Budget in the House at 11-30 a.m.

MR. CHAIRMAN: As usual tomorrow, we will be having Question Hour at 10-00 a.m. After completion of Question Hour, we will be having Tea Break for 15 minutes. Then, the Budget will be presented to the House by Sri P. Narayana, Minister for Municipal Administration & Urban Development at 11-30 a.m.

Now, the House is adjourned to meet again on 20th August, 2014 at 10.00 a.m.

(Then, the House adjourned at 12.02 p.m. to meet again at 10.00 a.m. on Wednesday, the 20th day of August, 2014).

***